# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
గురువారం 28, మే 2026 | 16 పేజీలు




## కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి

ధాన్యం నిల్వలను వెంటనే మిల్లులకు తరలించండి

అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యం రక్షణ చర్యలు చేపట్టాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ అంకిత్

16వ పేజీలో...



# ఆడబిడ్డల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క

ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు

వడ్డీ లేని రుణాలు పరిమితి పది లక్షలకు పెంపు

రెండున్నర ఏళ్లలో 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు

2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా అడుగులు

ప్రతి నియోజకవర్గంలో సంపూర్ణ సోలరైజేషన్ ప్రక్రియ పై దృష్టి

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే బాధ్యత ఆడబిడ్డలదే

ఎర్రుపాలెం మండలంలో సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవం

హెచ్పిసిఎల్ బంకు భూమి పూజ

మధిర మే 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళ సాధికారత ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో కలిసి ఆయన మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రూ.2.34 కోట్లతో నిర్మించిన ఒక మెగా వాట్ సోలార్ పవర్ జనరేషన్ ప్లాంటును ప్రారంభించి,

2వ పేజీలో...

## చికెన్ కర్రీలో బల్లి!

కోదాడ క్రాస్ రోడ్డు రమేష్ దాబాలో ఘటన

వేడి వేడిగా తింటూ బల్లి కనిపించడంతో నిర్ఘాంతపోయిన కస్టమర్



16వ పేజీలో...














16 లో..

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, మే 27 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదర, సోదరీమణులు వారి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆహ్లాదకరంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని జిల్లా







# ఆడబిడ్డల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మొదటి పేజీ తరువాయి..

మండల మహిళా సమైఖ్య కు రూ.1.30 కోట్లతో హెచ్పిసిఎల్ ద్వారా మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణానికి భూమి పూజలు చేశారు. క్రమంలో అంగన్వాడి సెంటర్లకు ఇగ్నిషన్ స్టవ్ లను, పసుపు బాయిలింగ్ ప్లాంట్లను అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళ సంఘాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. పదేళ్ల కాలంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేనిబ్యాంకు రుణాలను అందించడమే లక్ష్యంగా ప్రతి అంశంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా వెంకటాపురం గ్రామంలో మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్రాజెక్టును నిర్మాణం చేపట్టి వారిచే విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆర్థిక వెసులుబాటు చేసే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అడిగేసిందని అన్నారు. అలాగే రాష్ట్రంలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సుల కేటాయింపు వర్తక వ్యాపార రంగాలలో నిలదొక్కుకునే విధంగా వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ. 5 నుండి 10 లక్షలకు పెంచుతూ మహిళలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం 90 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న మహిళల కార్యక్రమాల లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల మహిళ సంఘ కార్యాలయాలను నిర్మించుకునేందుకు



వర్చువల్ గా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. ఏడాదికి 20 వేలకోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా ఇస్తామన్న హామీ మేరకు ఇప్పటికే రెండు నరేల కాలంలో 66 వేల కోట్ల బ్యాంకు రుణాలను ఇప్పించడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలను మరింత మెరుగైన రీతిలో ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు కల్పించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఆర్థిక చేయూతలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. 2030 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పాలకుల హాయంలో కంటే 3400 మెగావాట్ల అదనపు డిమాండ్ విద్యుత్ వాడకం పెరిగినప్పటికీ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నామని, ఇది ముందస్తు ప్రణాళిక అంచనాలతోనే సాధ్యమైందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని పెంచడం తప్పనిసరిగా మారిందని ఇందుకు అనుగుణంగా సోలార్ పవర్ ఉత్పత్తిని విస్తృతంగా పెంచేందుకు ప్రణాళిక విధంగా కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. దీనిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండల కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రాన్ని సంపూర్ణ సోలరైజేషన్ చేసేందుకు ప్రతిపాదించి అమలు చేయడం జరుగుతుందని త్వరలోనే ఇదే రీతిలో ప్రతి నియోజకవర్గ పరిధిలో ఆయా శాసనసభ్యుల సూచనల మేరకు ప్రాంతాలను ఎంపిక చేసి సోలరైజేషన్ ప్రాజెక్టును విస్తృతం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వాయు కాలుష్యాన్ని నియంత్రించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు రైతులు పంట వ్యర్థాలను కాల్చివేయడం ద్వారా కాలుష్య పరిస్థితులు భూసరానికి జరుగుతున్న నష్టాన్ని నిలువరించేందుకు ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు యువత అధికారులు ప్రజాప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజారోగ్యానికి విఘాతం కలిగే ఈ చర్యలు పునరావృతం కాకుండా ప్రచారం చేయాలని ఇందుకు భిన్నంగా వ్యవహరించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడకుండా అధికారులు వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదని ప్రత్యేకించి మహిళ సాధికారత సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలతో విషం చిమ్ముతూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న తీరు అసహ్యాన్ని కలిగిస్తున్నదని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వానికి ఆడబిడ్డలే కంటికి రెప్పలని ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీపైనే ఉన్నదని విమర్శలు చేసే వారి వారికి తగిన బుద్ధి చెప్పే బాధ్యత కూడా మీదే అంటూ హాజరైన, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆడపడుచులకు డిప్యూటీ సీఎం కర్తవ్యం బోధన చేశారు.

### మహిళను గౌరవించే ప్రభుత్వం మాది: సీతక్క

మహిళా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీకి ఆడపడుచులే అండ దండ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సును మహాలక్ష్మి గృహజ్యోతి అమలు చేస్తూ సన్న బియ్యం వడ్డీ లేని రుణాలను అందిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళా సాధికారత పథకాలపై ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలు తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలోనిమండలం మహిళా సమాఖ్యలు మరింత బలోపేతం కావలసిన అవసరమున్నదని, ప్రతి మహిళ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఒక ఆర్థిక శక్తిగా ఎదిగి దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య శివరాజన్, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర డిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదనపు కలెక్టర్డా. శ్రీజ రెడీ చైర్మన్ వి. అనీల, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.డి ఆర్ డి ఏ కె. శ్రీరామ్.సెర్ప్ డైరెక్టర్ ఎం. కృష్ణ.సెర్ప్ కన్సల్టెంట్ శ్రీధర్ గుప్తా, డి డబ్ల్యూ ఓ వి. విజయ,నెడ్ కాప్ జి యం ఎ. అజయ్,అదనపు డి ఆర్ డి ఓ ఆర్. జయశ్రీ,సీనియర్ ఆఫీసర్, (ఇక్రిశాట్) బి. శ్రీనివాస్.హెచ్ పి సి ఎల్ సీనియర్ సేల్స్ మేనేజర్ కె. పవన్ కళ్యాణ్,గౌతమి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె. సంధ్య. ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి కె. వెంకటనర్సయ్య.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లుజిల్లాలోని అన్ని శాఖల అధికారులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అనాథ ముస్లిం వ్యక్తికి ఫజల్ మిత్ర ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**మహబూబాబాద్ టౌన్,మే27,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద షేక్ లతీఫ్ అనే ముస్లిం అనాథ వ్యక్తి మరణించగా విషయం తెలుసుకున్న టౌన్ పోలీసులు స్థానికంగా ఉండే ఎల్ఐసి నయీమ్, సర్వర్ పాన్షాప్ యజమాని ఫజల్ మిత్ర బృందానికి సమాచారం అందించారు. అనంతరం కంకర బోర్డ్ యూత్ సభ్యులు, అల్ అన్సార్ సభ్యుడు నయీమ్ తదితరులు మానవత్వంతో ముందుకు వచ్చి అనాథ మృతదేహానికి ముస్లిం సాంప్రదాయాల ప్రకారం ఖననం చేశారు. మృతుని ఆత్మకు అల్లాహ్ జన్నత్ ప్రసాదించాలని ప్రార్ధనలు చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# హోంగార్డు ఉపేందర్ పదవీ విరమణ

## -ఘనంగా సన్మానించిన ఎస్పీ శబరీష్

**మహబూబాబాద్ టౌన్,మే27,ప్రభాతవార్త:**



జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా సేవలందించిన హోంగార్డు ఉపేందర్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోంగార్డు ఉపేందర్ను జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు పోలీస్ శాఖలో కీలకభాగమని, ప్రజా భద్రత, విధి నిర్వహణలో వారు అందించే సేవలు ప్రశంసనీయం అన్నారు. ఉపేందర్ తన విధుల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి సహచరులకు ఆదర్శంగా నిలిచారని, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్. ఆర్.ఐ భాస్కర్, కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యా, వైద్యం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యా, వైద్యం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. పలు వార్డుల్లో పర్యటించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి రావడం లేదని, పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద, మద్యతరగతి ప్రజలు వస్తారని ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అందరికి వైద్యం అందాలనే లక్ష్యంతో జిల్లాలో 300పడకల ఆసుపత్రి, డైయాలసిస్ సెంటర్, మెడికల్ హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సేవలు అందిస్తుందని గుర్తుచేశారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు సేవలందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఎమ్మెల్యే వెంట అధికారులు, వైద్యులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**బయ్యారం,మే27,ప్రభాతవార్త:**

బయ్యారం మండలకేంద్రానికి చెందిన సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ సీనియర్ నాయకులు మోడెం సారయ్య గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. వారి భౌతికకాయాన్ని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిపి గుగులోతు కిషన్నాయక్ సందర్శించి నివాళులు అర్పించారు. సారయ్య భౌతికంగా మన మద్య లేకపోవడం బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ఈ నెల 25న జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, రైల్వే హెడ్కానిస్టేబుల్ మాడే రాజమల్లు మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రాజమల్లు కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామని కిషన్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు తాటి జనార్ధన్, కంకటి నారాయణ, నందగిరి భద్రయ్య, నందిపాటి భవాని, రంజిత్, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో రైతులకు అనేక లాభాలు

**గార్ల,మే27,ప్రభాతవార్త:**

పంట మార్పిడి విధానం పాటించడం ద్వారా రైతులకు అనేక ఆర్థిక లాభాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని శేరిపురం రైతు వేదికలో రైతులకు పంట మార్పిడిపై లాభాలు, పంట అవశేషాలు కాల్చడం ద్వారా కలుగు నష్టాలు, నానో యూరియా వాడకం వలన కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి విధానంతో నేల సారవంతమై చీడ, పీడ వ్యాదులు తగ్గడమే గాక ఎరువుల ఖర్చు, నీటి వినియోగం తగ్గుతుందని పంట దిగుబడులు స్థిరంగా ఉండి రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా నేల సారం తగ్గి పంటకు అవసరమయ్యే సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

**పెనుబల్లి,మే 27,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామం వద్ద సబ్స్టేషన్ ఎదురుగా మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ మీద వెళుతున్న ఇద్దరు మృతి చెందారు వివరాల్లోకి వెళితే కృష్ణాజిల్లా కోడూరు మండలం పాలకాయ తిప్ప గ్రామానికి చెందిన కారాడి శ్రీమన్నారాయణ 29 సంవత్సరాలు ఏలూరు జిల్లా పెదవేగి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి ప్రసాద్ 34 సంవత్సరాలు మీరు ఇరువురు కలిసి కార్పెంటర్ పని చేసుకుని జీవనం సాగించే వీరు ఇరువురు విసన్నపేట వెళ్లి తిరిగి తమ స్వగ్రామాలకు వెళుతుండగా మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామం వద్ద గల విద్యుత్ సబ్స్టేషన్ దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇరువురు తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉండడంతో బాధితుల కుటుంబ సభ్యులకు కొండపర్తి కిషోర్ బాబు సంఘటన వివరాలను బాధితుల ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. అప్పటికే మృతి చెందిన మృతదేహాలను పెనుబల్లి ఏరియా వైద్యశాలలోని మార్చురీని అందించగా మార్చురీలోని మృతదేహాలను చూసిన కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులేనని నిర్ధారణ చేసుకొన్నారు. అనంతరం వి ఎం బంజర పోలీస్ స్టేషన్కు వెళ్లి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదును ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వి ఎం బంజర ఎస్సై ఎం వెంకటేష్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మండుటెండలో వీ ఓఏ .ల నిరసన ర్యాలీ

**ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన .**

**తల్లాడ 28 ప్రభాత వార్త**

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఐకెపి వీఏఓ ల సమ్మె నాల్గవ రోజుకు చేరింది. గురువారం బివోఏ లు మండుటెండను సైతం లెక్కచేయకుండా భగభగ మండే ఎండలో ప్లెక్సీలు చేతబట్టి రింగ్ రోడ్డు




దగ్గర శాంతియుత ర్యాలీ చేపట్టినారు. అనంతరం ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజుకు. మరియు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి. కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కనీస వేతనం 20.000 రూపాయలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి. నాగేశ్వరరావు. ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి. బిజెపి నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు మండల అధ్యక్షులు చల్ల నాగులు వారికి సంఘీభావం తెలిపి ప్రభుత్వం గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ. వివోల అధ్యక్షురాలు డి సుజాత. కార్యదర్శి బి భాను శ్రీ. కోశాధికారి వీ కళావతి. ఉపాధ్యక్షురాలు కే విజయ లక్షి మ్మ. సహాయ కార్యదర్శి అనసూర్య. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ ప్రసన్న .గౌరవ అధ్యక్షురాలు వెంకటలక్షి మ్మ



## అగ్నికి ఆహుతైన పూరి ఇల్లు

**కల్లూరు, మే 27, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో దళిత వాడకు చెందిన దిరిసనపు శ్రీనివాసరావు పూరి ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో లక్ష రూపాయల నగదు తో పాటు పొలం కాగితాలు కూడా అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని పేద కుటింబికూడైన దిరిసనపు శ్రీనివాసరావు వేడుకుంటున్నాడు.



## వడదెబ్బ తగిలి మండలంలో ఇద్దరు వ్యక్తుల మృతి

**టేకులపల్లి మే 27 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం లో వడదెబ్బ తగిలి ఇద్దరు వేరు వేరు వ్యక్తులు మరణించిన సంఘటన చోటుచేసుకుంది సులానగర్ గ్రామానికి చెందిన సూర్య పల్లి జయరామయ్య 62 సంవత్సరాలు కొన్ని రోజులుగా కొడుతున్న ఎండాకాలం తీవ్రతను ఇబ్బంది పడుతూ నిన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుని ఇంటికి వచ్చి సోమసిలి రెండుసార్లు వాంతులు విరోచనాలు అవ్వడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ తెల్లవారుజామున మరణించారు మృతుడికి భార్య ముగ్గురు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు ముత్యాలపాడు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామానికి చెందిన మారుతి వెంకటేశ్వరరావు తండ్రి గోపయ్య 60 సంవత్సరాల వ్యక్తి ఎండ దెబ్బ తగిలి తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ సంఘటన జరగడంతో గ్రామంలో విషాదఛాయలుముకున్నాయి

## మైనర్ బాలిక ను వేధించిన కేసు లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష,

**ఖమ్మం లీగల్**

ఖమ్మం పట్టణం నకు చెందినిందితుడు బోనేపల్లి వీరబాబు కు మైనర్ బాలిక ను లైంగికంగా వేధించిన కేసు లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 50 వేల రూపాయి ల జరిమాన విధిస్తూ ఖమ్మం జిల్లా ఫోక్స్1 ఇన్ ఛార్జ్ న్యాయాధికారి మొదటి అధనపు జిల్లా న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు బుధవారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 28 మే2023 నాడు మైనర్ బాలిక రోడ్డుపై ఆడుకొనుచుండగా నిందితుడు త్రాగి వచ్చి బాలికను ఇంటి లో కి తీసుకొని పోయి నిందితుడు మైనర్ బాలిక ను వేధించినాడని బాలిక తల్లి 28 మే 2023 న ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కేసు ను విచారించి కోర్టులోచార్జెషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నిందితునిపై నేరం రుజువు కావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## మద్దులపల్లి లో రుద్ర తులసమ్మ మృతినివాళులర్పించిన సర్పంచ్ నాగమణి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో రుద్ర తులసమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.ఆమె మృతదేహం కు సర్పంచ్



పడిగ నాగమణి నివాళు లర్పించారు.తులసమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సా నుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ నాగమణి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు,ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు జనపతి వీరన్న,దుగ్గి అనంత రాములు,గబ్రునాయక్, సామ రామిరెడ్డి,ఇమ్మడి వెంకన్న,నారాయణరెడ్డి, పడిగ సూర్యనారాయణ, మన్నెం వెంకటే శ్వర్లు,నర్సి రెడ్డి,నాగిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొని తులసమ్మ మృతదేహానికి నివాళులు అర్పించారు.




## గుంటూరు టూ మహబూబాబాద్ జిల్లాకు అక్రమంగా నాటుసారా తయారీ బెల్లం రవాణా

**500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టిక, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్త:**

గుంటూరు నుండి మహబూబాబాద్ జిల్లాకు నాటుసారా తయారీ బెల్లం అక్రమంగా రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నేలకొండపల్లిప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్అధికారులు ముదిగొండ మండలం వల్లభి గ్రామం వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తుండగా నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్న



వాహనాన్ని పట్టుకున్నారు. ఈ తనిఖీలలో నాటుసారా తయారీదారులకు సరఫరా చేయుటకు అక్రమంగా రవాణా చేస్తున్న పది బస్తాలలో ఉన్న 500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టికను వారు పట్టుకుని, స్వాధీనం చేసుకున్నారు. అలాగే, నేరానికి ఉపయోగించిన రెండు సెల్‌ఫోన్ లు, ఇతర సంబంధిత ఆధారాలను కూడా సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు బాధ్యులైన మహబూబాబాద్ జిల్లాకు చెందిన డ్రైవర్ కర్లపాటి స్వామి, అదే జిల్లా కొండాపురం గ్రామంకు చెందిన ఎస్.యాకూబ్ పాషా లను అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణలో నిందితులు గుంటూరు ప్రాంతం నుండి బెల్లం, పట్టికను కొనుగోలు చేసి మహబూబాబాద్ జిల్లా పరిసర తండాల్లో నాటుసారా తయారీదారులకు సరఫరా చేసేందుకు రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో పాల్గొన్న ఇతర వ్యక్తులు, సరఫరాదారులు, కొనుగోలుదారుల వివరాలను కూడా స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సేకరిస్తున్నారు. నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో సబ్ ఇన్‌స్పెక్టర్ టి.లత, సిబ్బంది ముత్తయ్య, ప్రవీణ్, శ్రావణ్, చిరంజీవి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ మాట్లాడుతూ అక్రమ నాటుసారా తయారీకి అవసరమైన ముడి పదార్థాల సరఫరా, రవాణా పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గోల్ తండా ఆత్మహత్య కేసు:

**భర్త, అత్తమామలు అరెస్టు, మరో నిందితురాలు కోర్టులో లొంగుబాటు**

**తిరుమలాయపాలెం, మే 27(ప్రభాత వార్త)**

గోల్ తండాకు చెందిన వివాహిత బానోత్ మీనాక్షి ఆత్మహత్య కేసులో భర్తతో పాటు అత్తమామలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితురాలు న్యాయస్థానంలో లొంగిపోయినట్లు ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, గోల్ తండా గ్రామానికి చెందిన బానోత్ మీనాక్షి (భర్త: శివాజీ) ఈ నెల 22వ తేదీన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి గుగులోత్ భారతి (భర్త: రంగా) తిరుమలాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మరణానికి భర్త బానోత్ శివాజీ, గంట లక్షి మ్మ, అత్తమామలు బానోత్ శ్రీను, బానోత్ దుబ్లీల వేధింపులే కారణమని ఆమె ఆరోపించారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఎ1 నిందితుడు బానోత్ శివాజీ (తండ్రి: శ్రీను), ఎ3 బానోత్ శ్రీను, ఎ4 బానోత్ దుబ్లీ (భర్త: శ్రీను)లను మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో ఎ2 నిందితురాలైన గంట లక్షి మ్మ మంగళవారం న్యాయస్థానంలో స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఎస్ఐ జగదీష్ తెలిపారు.






## మానసికంగా వేధిస్తున్న టిఏపై చర్యలు తీసుకోండి

### - దుమ్ముగూడెం ఎంపీడీవోకు పంచాయతీ

### కార్యదర్శుల ఫిర్యాదు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మహిళ గ్రామపంచాయతీ కార్యదర్శులపై దురుసుగా ప్రవర్తిస్తూ మానసికంగా వేధిస్తున్నాడని ఉపాధి హామీ పథకంలో టి ఏ గా పనిచేస్తున్న రాజసింహ పై చర్యలు తీసుకోవాలంటూ దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ కు పలువురు పంచాయితీ కార్యదర్శులు బుధవారం ఫిర్యాదు చేశారు మా ఉన్నతాధికారులైన ఎంపీడీవో



ఎంపీవో ఏపీవో సూచనలు మేరకు విధులు నిర్వహిస్తున్నామని కానీ సంబంధంలేని టి ఎ వేధింపులు ఎక్కువయ్యాయని దీనితో మానసిక వేదనకు గురవుతున్నామని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన జేసి వేణుగోపాల్

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కుటుంబ సభ్యులు బుధవారం సందర్శించి



శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో జాయింట్ కలెక్టర్ ను దేవాలయంలోనికి తీసుకు వెళ్లారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు పర్ణశాల ప్రాచిత్యాన్ని వేద పండితులు ఆయనకు వివరించారు ఆయన వెంట దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కష్టానికి మంచి ప్రతిఫలం

### - పదో తరగతి విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### - ఐటిడిఏ పిఓ బి.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** తల్లి నవమాసాలు మోసి మీకు జన్మనిచ్చిన,




మీ భవిష్యత్తును బాగు చేయడానికి మీ తండ్రి ఎంత కష్టపడ్డాడో దానికి ప్రతిఫలం 10వ తరగతిలో మీరు సాధించిన మార్కులు వారు పడ్డ కష్టానికి మంచి గుర్తింపు తెచ్చాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు మరియు గురుకులం కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు చదివి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు జన్మనిచ్చింది తల్లిదండ్రుల అయిన తల్లిదండ్రుల తర్వాత గురువులు కూడా తల్లిదండ్రుల పాత్ర పోషించి మీ మంచి చెడ్డలు చూసుకుంటూ10 సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పించి మీ యొక్క భవిష్యత్తును బంగారు బాటలో తేవడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదివిన విద్యార్థినీ విద్యార్థులు సాధించిన మార్కులు తెలంగాణ రాష్ట్రంలోనే మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినంత మాత్రాన ఇంతటితో మీ జైత్రయాత్ర ఆపకూడదని, రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కులతో ఎంసెట్, నీట్, జేఈఈ మరియు ఇతర గ్రూప్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని ఆ



దిశగా ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదవాలని పిల్లలకు సూచించారు. ఎంపీసీ, బైపిసి చదివిన పిల్లలు బీటెక్, ఎంబీబీఎస్ కోర్సులు చేయడానికి ఉపకరిస్తాయని, సిఇసి, హెచ్ఈసి చదివిన పిల్లలు గ్రూప్స్ కాంపిటేటివ్ ప్రిపేర్ అయ్యే వారికి సివిల్స్ ఎంట్రెన్స్ రాసేవారికి దాదాపు 50 శాతం ప్రశ్నలు ఈ కోర్సులు చదివిన వారికి తప్పకుండా వస్తాయని ఆ దిశగా మీరు అనుకున్న సబ్జెక్టు తీసుకొని బాగా చదివి వృద్ధిలోకి రావాలని అన్నారు. ఇంటర్మీడియట్ చదువుకుంటూనే మీ యొక్క కెరీర్ పై దృష్టి సారించి మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మీకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలలో 550 పైన మార్కులు సాధించిన 19 మంది బాల బాలికలకు, ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల నుండి ఇద్దరు అలాగే 550 పైన మార్కులు సాధించిన నలుగురు బాలురు, ఐదుగురు బాలికలకు, గురుకులం పాఠశాలలో ఎనిమిది మంది బాలురు, ఇద్దరు బాలికలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఐదుగురు బాలురు, నలుగురు బాలికలు, ఇంటర్ రెండవ సంవత్సరంలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు, జేఈఈ మెయిన్స్ ఐదుగురు బాలురు, ఎఫ్ సెట్ అగ్రికల్చర్ ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు, ఎఫ్ సెట్ ఇంజనీరింగ్ నలుగురు బాలురు, ఒక బాలిక అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి ?, ఏ సి ఎం ఓ లు రమేష్, రాములు, ఏ టి డి ఓ చంద్రమోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాలరావు మరియు ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగి నాగళ్ళ రవి వర్ధంతి సభ

### - భద్రాచలం సెక్షన్ కార్యాలయంలో ఘనంగా నివాళులు

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త:



భద్రాచలం టౌన్ విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తూ, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నాగళ్ళ రవి నాలుగో వర్ధంతిని బుధవారం భద్రాచలం సెక్షన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గత 2022 మే 26న టెంపుల్ ఏరియాలో విధుల్లో భాగంగా పోల్ ఎక్కి పనిచేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై పోల్ పైనుంచి కిందపడి రవి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కార్యాలయంలో రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉద్యోగులంతా రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) జీవన్ కుమార్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడిఈ) నరసింహారావు, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)రాజారావులతో పాటు స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ (మెంబర్) శరత్ పాల్గొని రవి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు వెంకట్ రాజు, కోకిరాల సత్యనారాయణ, మూర్తి, రామకృష్ణ, ఉదయ్, రవి, త్రినాద్ రెడ్డి, సురేష్, కలీం, సబ్బం శ్రీనివాస్, జగదీష్, జాషువా, బాలరాజు మరియు సెక్షన్ పరిధిలోని సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### – సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



భద్రాచలం, ప్రభాతవార్త: బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం కుటుంబాలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల మండలాల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ అని ఆయన అన్నారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు కుటుంబాలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

### – ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు

భద్రాచలం ప్రభాతవార్త : నాలుగు రాష్ట్రాల అనుసంధానంగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు వైద్యశాఖ అధికారులతో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రి పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చాలా మంచి పేరు ఉందని ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీలు కూడా ఆసుపత్రి పై నమ్మకముతో ఇక్కడే డెలివరీలు చేయించారని అటువంటి పేరు ఉన్న ఆసుపత్రికి సిబ్బంది నిరక్ష ?ల్ల వలన చెడ్డ పేరు వచ్చే సూచనలు ఉన్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, డాక్టర్లు స్టాఫ్ నర్సులు మీరు చేసే పని ప్రతిదీ రికార్డులో నమోదు చేయాలని, డాక్టర్లు పేషెంట్లను చూసి వెళ్లిపోయిన తర్వాత పేషంట్లతో ప్రేమగా వ్యవహరించాలని మరియు పేషెంట్లకు వారికి ఉన్న జబ్బుకు గురించి కౌన్సిలింగ్ ఇచ్చి సలహాలు సూచనలు అందించాలని అన్నారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం మెయింటైన్ చేయాలని అన్నారు. అలాగే శానిటేషన్ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరిగా పేషెంట్లకు పేషెంట్లతోపాటు వచ్చిన అటెండర్ లకు ఆసుపత్రి మెనూ ప్రకారం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు మొదలుకొని కింది స్థాయి సిబ్బంది వరకు సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన అన్నారు.

## టిఫిన్ పార్సిల్ కవర్లతో.. క్యాన్సర్ ముప్పు..?

**యదేచ్ఛగా పాలిథిన్ వినియోగం.**

**నిషేధం అమల్లో ఉందా..అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**

**వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్ల లోనే ప్యాక్ చేస్తున్న దుకాణ యజమానులు.**

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు.**

**ఏన్కూరు,మే 27, ప్రభాతవార్త :**

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పాలిథిన్ కవర్ల వినియోగం రోజురోజుకు పెరుగుతూ..ప్రజల ఆరోగ్యాని కి..పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుంది.ముఖ్యంగా టిఫిన్ సెంటర్లు..హోటళ్లు..టీ దుకాణాలు..కూల్ డ్రిం క్ షాపులు..కిరాణా దుకాణాలు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వంటి వ్యాపార కేంద్రాలలో వేడి వేడిగా ఇడ్లీలు..పూరీలు..బజ్జీలు..బోండాలు..వడలు..ఉప్మా..దోశ..ఫ్రైడ్ రైస్..కర్రీలు..తదితర ఆహార పదార్థములను నేరుగా పలచటి ప్లాస్టిక్ కవర్ల లోనే పార్సిల్ ఇస్తుండటం ఆందోళన కలిగిస్తుంది.టీ..కాఫీ..సాంబార్..ఇడ్లీ వంటి వేడివేడి ఆహార పదార్థము లను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేయడం వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం వేడి ఆహారం ప్లాస్టిక్ లేదా నాసిరకం పాలిథిన్ కవర్లలో ఉంచినప్పుడు వాటి లోని హానికర రసాయనాలు ఆహారములో కలిసే ప్రమాదం ఉందని చెబుతున్నారు.వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలో వేసినప్పుడు..వేడికి ప్లాస్టిక్ కరిగి బిస్ఫినాల్..థలెట్స్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు ఆహారంలో కలుస్తాయి. ఈ సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు..మరియు రసాయనాలు మన శరీరంలోకి చేరి..దీర్ఘకాలంలో హార్మోన్ల అసతుల్యతలకు.. ప్రత్యుత్పత్తి సమస్యలకు మరియు కణాల మార్పులకు దారితీసి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.దీర్ఘ కాలంగా అలాంటి ఆహారం తీసుకోవడం వలన క్యాన్సర్..హార్మోన్ల అసమతుల్యత..కిడ్నీ..లివర్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.అయినప్పటికీ వ్యాపారులు ఖర్చు తక్కువనే కారణంతో నాసిరకం పాలి థిన్ కవర్ల వినియోగాన్ని ఆపడం లేదు..ప్రభుత్వం పలుమార్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్..పలుచటి పాలిథిన్ కవర్లపైనిషేధం విధించినప్పటికీ మండల కేంద్రమైన ఏనుకూరులో ఆ నిషేధం ఎక్కడ కూడా కనిపించడం లేదని ప్రజలు వి మర్శిస్తున్నారు.ప్రతి చిన్న దుకాణం నుండి..పెద్ద హోటల్ వరకు ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. కూరాగాయలు..మాంసం.. చేపలు..టిఫిన్లు..టీ..చట్నీలు..ఇలా అన్నింటిని పాలిథిన్ కవర్ల లోనే ఇస్తుండడం సాధారణమైపోయింది.ముఖ్యంగా ఉదయం..సాయంత్రం సమయాలలో టిఫిన్ సెంటర్ల వద్ద వినియోగిస్తున్న పలుచటి క వర్లు పరిశీలిస్తే నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే విషయం స్పష్టం అవుతుందని పలువురు వినియోగదారు లు పేర్కొంటున్నారు.వేడిసాంబార్..కర్రీలను పలచటి కవర్లలో పోయడంతో కవర్లు కరిగిపోతూ ఉండే దృశ్యాలు కూ డా తరచూ కనిపిస్తున్నాయని చెబుతున్నారు.అయినా ఆహార భద్రత శాఖ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లే దనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాలిథిన్ కవర్లు వాడకం వలన కేవలం ఆరోగ్య సమస్యలే కాకుండా..పర్యావ రణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుంది.అలాగే వ్యాపారులకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉ ల్లంఘించే వారి పై జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా..పంచా యతీ..ఆహార భద్రత..కాలుష్య నియంత్రణశాఖ..అధికారులు సమ న్వయంతో పనిచేసి పాలిథిన్ నిషేధాన్ని కఠి నంగా అమలు చేస్తేనే పరిస్థితిలో మార్పు వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు..ప్రస్తుతం నిషేధం పేరుకే నా..? లేక అమలులో ఉందా..? అనే ప్రశ్నలు ఏన్కూరు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.



## సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం

**పరిసరాల పచ్చదనంపైనే సంపూర్ణ ఆరోగ్యం**

**వడదెబ్బకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్త వహించాలి**

**రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్**

**కారేపల్లి మే 27 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు ఉండే విధంగా విలేకరులు సూచించిన సమస్యలపై జిల్లా వైద్య అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించి వైద్య అధికారి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పచ్చని చెట్లు నాటి వాటి పరిరక్షణకై చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య విధానంపై సిబ్బందితో మాటా ్లడారు. అనంతరం విలేకరుల సమావేశంలో హెల్త్ డైరెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.. త్రాగునీరును తీసుకుంటూ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంకాలం మూడు గంటల వరకు ప్రయాణించవద్దన్నారు సహజ సిద్ధంగా లభించే నీటిలో కొంత చక్కెర ఉప్పు కలిపి సేవిస్తే డిహైడ్రేషన్ కాకుండా ఉంటుందన్నారు. సీజనల్ లో లభించే పండ్లను తప్పనిసరిగా విని యోగిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎండలో వ్యాయామాలు చేయవద్దని తెలిపారు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎంతో వ్యయం చేస్తుందని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులను సరఫరా చేసిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఏవైనా మందులు లేకపోతే ముందుగానే ఇండెంట్ పెట్టినట్లయితే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఇరువురి వైద్యాధికారులు ఉండాలని సూచనను పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో రామారావు, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ చందు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణు మాధవ్ కారేపలి మండల వైద్యాధికారి సురేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన గుర్రం

**తల్లాడ 27 ప్రభాత వార్త**



సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టరాగమై దయానందును పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు సన్మానించి జ్ఞాపికను అందజేసినారు ఖమ్మంలోని గుర్రం శ్రీనివాసరావు గృహానికి సాధారణంగా ఆహ్వానించి సాంప్రదాయ ప్రకారం సన్మానించినారు.



## విజయవంతంగా కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ప్రమాణ స్వీకార మహోత్సవం

**రాంబాబును అభినందించిన ఎమ్మెల్యే**

**కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్**

**భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు**

**కామేపల్లి కాంగ్రెస్ కంచుకోట చరిత్రను ఎన్నటికీ చెరగనివ్వద్దు**

**ప్రజల మనిషి వెంకటరెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలి**

**ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలి**

**అందరినీ కలుపుకొని సమన్వయంతో పనిచేసి సత్తాను చాటి చెప్తా**

**పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సైనికుడిలా పని చేస్తా**

**ప్రమాణ స్వీకార సభలో కామేపల్లి మండల నూతన అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు స్పష్టీకరణ**

**కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీని నిర్మాణాత్మకంగా,క్రింది స్థాయి నుంచి పటిష్టపరిచి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, నూతనంగా నియమించబడిన కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయ ణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.బుధవారం ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కామేపల్లి మండలం నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి,జిల్లా కిసాన్ కార్యదర్శి సుంకిరెడ్డి దామోదర్ రెడ్డి ల ప్రమాణ స్వీకారోత్సవం డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం,పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,జిల్లా మహిళాధ్యక్షురాలు సౌజన్య,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రు నాయక్ తదితరుల ఆధ్వర్యం లో కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది, కొట్లాడి తెచ్చింది కాంగ్రెస్ పార్టీ యేనని, కానీ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో, మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల పాటు పరిపాలించి తెలంగాణ అభివృద్ధిని, విచ్ఛిన్నం చేశాయని, తెలంగాణ దోపిడీకి గురైందని వి మర్శించారు.ప్రాంతీయ పార్టీలు మతతత్వ పార్టీల బూటకపు వాగ్దానాలని నమ్మ వద్దని హితవు



పలికారు.రాజకీయాలు వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ఆరు పథకాలు అమలవుతున్నాయని, ఇంకా దేశం లోనే అభివృద్ధిలో తెలంగాణ దూసుకు పోతుందని పేర్కొన్నారు.పార్టీ మహాసముద్రం లాంటిదని, ఏ పార్టీకి లేని విధంగా 140 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఇలాంటి అఖండ సముద్రమయమైన ఈ పార్టీలో వర్గాలు ఉండటం సహజమని,అయినా సరే ఎన్నికల సమయంలో అందరం ఒక్కటిగా నిలిచిపోతున్నామని,ఈ సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉందని, కార్య కర్తలు బూతుల వారీగా, గ్రామాల వారిగా మండల స్థాయిలో కమిటీలు వేసుకొని పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా కమిటీలో స్థానం పొందిన వారిని శాలువాలతో పుష్పగు చ్ఛములతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు అప్ప గించిన ఈ బాధ్యతను భారంగా కాకుండా వర్గాలకతీతంగా,ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకొని, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నడుచుకుంటామని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి మాలోత్ సరిరాం నా యక్, మాజీ జెడ్పిటిసి బానోత్ వెంకట్ ప్రవీణ్ నాయక్, ఓ బి సి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, రవి, ప్రస్తుత సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# మాదన్నపేట పాఠశాలలో విరిసిన రంగుల శోభ..

**చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రభాకర్ రావు..**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు నేడు కొత్త శోభతో కళకళలాడుతున్నాయి. దీనికి కారణం ఆ ఊరి దాత గంగు ప్రభాకర్ రావు చూపిన మానవత్వమే. వెలిసిపోయిన గోడలతో నిరుత్సాహంగా కనిపిస్తున్న తరగతి గదులను చూసి చలించిపోయిన ప్రభాకర్ రావు, "బడి అంటే పిల్లలకు రెండో ఇల్లు. ఆ ఇల్లు అందంగా ఉంటేనే వారు సంతోషంగా చదువుతారు" అనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో రెండు పాఠశాలలకు ఆకర్షణీయమైన రంగులు వేయించారు. నేడు చక్కని రంగులు, గోడలపై విద్యాస్ఫూర్తిని నింపే బొమ్మలతో పాఠశాలల రూపురేఖలే పూర్తిగా మారిపోయి, విద్యార్థుల ముఖాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ప్రభాకర్ రావు సేవలు ఇవాళ్టితో మొదలైనవి కావు. గతంలోనే ఆయన ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువ చేసే టేకు ఫర్నిచర్‌ను అందజేయడంతో పాటు, రెండు లక్షల రూపాయలతో సకల సౌకర్యాలతో కూడిన వేదికను నిర్మించి ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలనే గొప్ప ఆలోచనతో 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులతో ఒక విద్యా వాలంటీర్‌ను కూడా నియమించారు. అంతేకాకుండా చదువులో, ఆటల్లో ప్రతిభ కనబరిచే చిన్నారులను అనేక సందర్భాల్లో నగదు బహుమతులతో ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. "ప్రభాకర్ రావు లాంటి దాతలు సమాజానికి ఆదర్శప్రాయులు. ఆయన చలువ వల్లే మా ప్రభుత్వ బడి పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు అందుతున్నాయి" అని గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమ్మగాని రాంబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న సైతం మాట్లాడుతూ, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత ఖర్చుతో పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ప్రభాకర్ రావు సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో మరెందరో దాతలు ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న గంగు ప్రభాకర్ రావుపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## అగ్ని ప్రమాదం నుంచి మామిడి తోటను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూములలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని రైతులు కొయ్యకాళ్ళను కాలుస్తున్న క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించింది. కొయ్యకాళ్ల కాలుకుంటూ మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సమీపంలోనే ఉన్న నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు చెందిన పది ఎకరాల మామిడి తోట వైపు మంటలు వ్యాపించాయి. వెంటనే మామిడి తోట రైతు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అప్రమత్తమై సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి అందించడంతో తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలం చేరుకొని మంటలను అదుపు చేయడంతో 10 ఎకరాల మామిడి తోట అగ్ని ప్రమ్నాద బారి నుండి రక్షింపబడింది. లేదంటే 10 ఎకరాల మామిడి తోట తో పాటు రెండు ఎకరాలలోని జామాయిల్ చెట్లు పలువురు రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు వైర్లు అగ్ని ప్రమాదానికి గురయ్యేవి. ఈ సందర్భంగా మామిడి తోట రైతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పొలాలలోని కొయ్య కాళ్ళను కాల్చవద్దని పదేపదే చెప్తున్నప్పటికీ రైతులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. తాను అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగానే తక్షణమే స్పందించి తన మామిడి తోటను అగ్ని ప్రమాద బారి నుండి కాపాడిన అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, రాజవెంకటరెడ్డి, అరవింద్, మహేష్, శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా రైతులు కొయ్య కాళ్ళను కాలుస్తూ ఇతర రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న దృష్ట్యా గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉన్న వాటర్ ట్యాంకర్లను నీటితో సిద్ధంగా ఉంచుకునేలా గ్రామపంచాయతీ పాలకవర్గాలు దృష్టి సారించాల్సి న అవసరం ఉందని అన్నారు. అనుకోని అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ట్యాంకర్ల నీటితో కొంతమేరకు అగ్ని ప్రమాదాలను అదుపులోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.




## నిరాశ్రయులను ఆదుకుంటాం

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం**

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

అకాల వర్షాలు, ఈదురు గాలులుతో ఇండ్లు, షెడ్లు కూలి నిరాశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న గ్రామాలను ఆయన మంగళవారం సందర్శించి బాధితులను పరామర్శించారు. వడగళ్ల వాన, ఈదురు గాలుల బీభత్సవానికి బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై కప్పు కొట్టుకు పోయింది. దీంతో ఆ పాఠశాలలోని బల్లలపై ఉంచి పుస్తకాలు, బుక్కులు పూర్తి తడిచి ముద్దయ్యాయి. అలాగే గ్రామంలోని పలు రేకుల షెడ్లు కొట్టుకుపోయాయి. హైస్కూల్ ను సందర్శించి పరిస్థితి ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే ఆ పాఠశాల హెడ్మాస్టర్ తో ఫోన్లో మాట్లాడారు. విషయం తెలిసి కూడా పాఠశాలను సందర్శించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని బాధిక కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రకృతి ప్రకోపానికి గురికావల్సి వచ్చినప్పుడు నష్టపోవడం జరుగుతుందని, ప్రభుత్వపరంగా అందరికీ అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అలాగే హైస్కూల్ పైకప్పు మరమ్మత్తులు చేపడతామని చెప్పారు. గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో చెట్లు విరిగి యాళ్ళ మల్లవ్వ అనే మహిళ గాయపడగా, స ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహసీల్దార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, కల్లెపల్లి, పారువెల్ల గ్రామాల పార్టీ అద్యక్షులు ఆర్. రవీందర్, ఈ. రాజయ్య తదితరులు ఉన్నారు.

**కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

గన్నేరువరం మండలం మాదాపూర్ లోని ఐకేపీ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి పైఅధికారులతో మాట్లాడి మక్కలని వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోపాటు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## కొత్తపల్లి లో గ్రంథాలయ ఏర్పాటుకు వినతి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత విద్యార్థులు మాట్లాడుతూ కొత్తపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పోటీ పరీక్షల సిద్ధతకు, చదువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు జ్ఞాన వికాసం కలిగించే విధంగా గ్రంథాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ మూడు నెలల వ్యవధిలో కొత్తపల్లిలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.



## డైరెక్టర్ గా ఎంతోమందికి ఉపాధిని అందించారు.

**ఎస్బిఐ ఆర్ యం లు,వెంకటేష్ పద్మావతి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ (ఆర్సెటి) స్వతంత్ర సంస్థని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు విభాగాల్లో శిక్షణను అందించిందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్లు వెంకటేష్. పద్మ తెలిపారు. ఈ సంస్థలో రెసిడెన్షియల్ శిక్షణను అందించడం ద్వారా చాలామంది శిక్షణ పొందిన అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఇలాంటి సంస్థకు నాలుగేళ్లుగా డైరెక్టర్ పదవిలో ఉండి సేవలందించి పదవి విరమణ పొందుతున్న దేదావత్ సంపత్ ను అభినందించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు బాధ పడకుండా, భవిష్యత్తులో తమ కుటుంబానికి సమయాన్ని కేటాయించి ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్లు శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, సంస్థ ఉద్యోగులు స్వప్న, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, అజయ్, సిబ్బంది పాల డైరెక్టర్ గా ఎంతోమందికి ఉపాధిని అందించారుస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ (ఆర్సెటి) స్వతంత్ర సంస్థని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు విభాగాల్లో శిక్షణను అందించిందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్లు వెంకటేష్. పద్మావతి తెలిపారు. ఈ సంస్థలో రెసిడెన్షియల్ శిక్షణను అందించడం ద్వారా చాలామంది శిక్షణ పొందిన అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఇలాంటి సంస్థకు నాలుగేళ్లుగా డైరెక్టర్ పదవిలో ఉండి సేవలందించి పదవి విరమణ పొందుతున్న దేదావత్ సంపత్ ను అభినందించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు బాధ పడకుండా, భవిష్యత్తులో తమ కుటుంబానికి సమయాన్ని కేటాయించి ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్లు శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, సంస్థ ఉద్యోగులు స్వప్న, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.



# "కార్పొరేట్" కోసమే కొత్త చట్టాలు...

**- వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పేందుకే మోడీ కుట్రలు...**

**- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి**

**లక్ష్మీదేవిపల్లి, మే 27 ప్రభాతవార్త:**





వ్యవసాయ రంగాన్ని మొత్తం కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసమే నూతన చట్టాలను తీసుకొస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలం మహాసభ ఈరోజు మర్రిగూడెంలో ఉప్పరపోయిన రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభకు ముఖ్య వక్తగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో నరేంద్ర మోడీ వచ్చాక వ్యవసాయ రంగాన్ని టార్గెట్ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నాడు.వ్యవసాయ రంగాన్ని మొత్తంగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతున్నాడు అని అన్నారు.ఈరోజు భారతదేశంలో మనం పండించే పంటలకు మద్దతు ధర లేదు. పెట్టుబడులు 30 శాతం కు పైగా పెరుగుతుంటే వద్దకు ధర లు ఐదు శాతం కూడా పెరగటం లేదు. గిట్టుబాటు ధరల ఊసే లేదు. భూసారంపై రైతులకు అవగాహన కల్పించడం లేదు. ఏ భూమిలో ఎంత పంట వేయాలి? దేశ అవసరాలకు ఏ యే పంటలు ఎంత అవసరం? ప్రణాళిక లేదు.నరేంద్ర మోడీ అమెరికా చెప్పినట్టుగా వింటూ మన రైతులకు మరణ శాసనం రాస్తున్నాడు. దేశంలో రైతులు, గిట్టుబాటు ధర లేక, మద్దతు ధర కూడా చేతికి అందకుండా అనేక సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ మహాసభకు ముందుగా జెండా ఆవిష్కరణ కామ్రేడ్ కురుసం బుచ్చయ్య ఆవిష్కరిం చారు. అమరవీరుల సంతాప తీర్మానం కామ్రేడ్ ఉప్పర పోయిన రామ్మూర్తి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కల్తి రాములమ్మ, సుగుణ, గుమ్మడి మారయ్య, నరసయ్య, ఎడమ, పండు, రాధా, రమ, తాటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా సమావేశం...

**కొత్తగూడెం టౌన్, మే 27 ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సందర్భంగా మే 25 నుండి జూన్ 2 వరకు మహిళా శక్తి వారోత్సవాలు సందర్భంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం గీత మండల మహిళా సమైక్య జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. విశిష్ట అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్యా చందన హాజరై మండల సమైక్యలో జరిగిన అభివృద్ధి పథకాలు స్వయంగా గ్రామ సమైక్య ప్రతినిధుల ద్వారా అడిగి తెలుసుకుని మండలంలో ఉన్న గ్రామ సమైక్యలు ఏ విధంగా రుణాలు తీసుకుంటున్నారు ఎట్ల కట్టుకుంటున్నా రూ స్వయంగా అడిగి తెలుసుకున్నారు మహిళా సంఘాల యొక్క అభివృద్ధి కొరకు బ్యాంకులు లింకేజ్ శ్రీనిధి నుండి మహిళా సంఘాలకు నిధులు రావడం జరుగుతుందని గ్రామీణ ప్రాంతంలో నాటు కోళ్ల కొర్ర మెనూ చేప యూనిట్లు మరియు ములగ సాగు కూరగాయల సాగు ను సాగు చేసుకునే అవకాశం ఉందని తెలియజేయునది అంతేకాకుండా జిల్లాలో ఉన్న 948 గ్రామ సమస్యలకు సొంత భవనం ఒక్కొక్క భవనంకు 10 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు మండల సమైక్యలకు సంత భవనం లేని వారికి కొత్త భవనం మంజూరు 20 లక్షలు చేయడం జరిగిందని తెలియజేసినారు మహిళా శక్తి కింద ఆర్టీసీ బస్సులు క్యాంటీన్లు పెట్రోల్ బంకులు గ్యాస్ ఏజెన్సీ సోలార్ ప్లాంట్ లు మహిళా సంఘాల చే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఎన్నో పథకాలు వడ్డీ లేని రుణాలు మంజూరు, నిధులు మంజూరైన అని ఈ సమావేశంలో తెలియజేసారు. ఇంకా మహిళా సంఘాలకు రాబోయే రోజులు లక్షాధికారి చేయాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని ఈ సమావేశాల్లో మహిళలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపిఎంలు సమ్మక్క, సురేష్ రెడ్డి, ఏపీఎం ఐబి అనురాధ, లక్ష్మీదేవిపల్లి మండలం ఏపీఎం వెంకటేశ్వరావు, సీసీలు కే నరసింహారావు, జ్యోతి భాస్కర్, సుజాత, మండల సమైక్య అధ్యక్షులు రామేశ్వరీ, కార్యదర్శి సౌజన్య, కోశాధికారి సంగీత, గ్రామ సమైక్య అధ్యక్షులు, ప్రతినిధులు సభ్యులు



# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సీపీఆర్ఎంఎస్ కార్డు లేకుండానే ఉచిత వైద్యం కల్పించాలి

**- డైరెక్టర్ (పా)ను కలిసిన బీఎంఎస్ నాయకులు**

**కొత్తగూడెం, మే 27 ప్రభాతవార్త:**



సీపీఆర్ఎంఎస్ కార్డు లేకుండానే సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సింగరేణి దవాఖానాలలో ఉచిత వైద్యం కల్పించాలని కోరుతూ సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రమాకాంత్, అడ్వైజర్ పులి రాజ రెడ్డి సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు తో బుధవారం సమావేశమయ్యారు. సింగరేణి పెన్షనర్స్ విషయాలపై సుదీర్ఘంగా చర్చల అనంతరం పెన్షనర్స్ సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరించుటకు అంగీకరించినారు. ముఖ్యంగా సీపీఆర్ఎంఎస్ కార్డు లేని మాజీ కార్మికులకు సింగరేణి దవకణాలలో ఉచితంగా వైద్యం చేయుటకు సానుకూలంగా స్పందించారు. సింగరేణి హాస్పిటల్స్ లో పెన్షనర్స్ కు సపరేటు వ్యవస్థ ఏర్పాటుకు అంగీకరించినారు ప్రతి మూడు నెలలకు ఒకసారి మందులు ఇచ్చుటకు ఇవ్వాలని 45 రోజులలో మెడికల్ బిల్స్ రియంబర్స్ మెంటు చేయాలని పెన్షనర్స్ ఉన్న చోటుకు సమీపంలో ఉన్న మందుల షాపులలో మందులు ఇవ్వాలని ప్రతి సంవత్సరం 25000 ప్రతి సభ్యునికి వైద్య ఖర్చులు ఇవ్వాలని సీపీఆర్ఎంఎస్ లిమిట్ ఎనిమిది లక్షలకు నుండి 15 లక్షలకు పెంచాలని వైద్యం చేసిన ప్రతిసారి ఎస్ఎంఎస్ పంపించాలని తదితర సమస్యలపై చర్చించడం జరిగినది సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని డైరెక్టర్ పా హామీ ఇవ్వడం జరిగినదని వారు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం...

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 27 ప్రభాతవార్త:**





తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వలననే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ పరిధిలోని పలు డివిజన్ లలో డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. పట్టణ పరిధి నెహ్రూనగర్, 47వ డివిజన్ పరిధిలోని రామానందతీర్థ కాలనీలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కొత్వాల తోపాటు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలకు మోలిక వసతులు ఏర్పాటు కాంగ్రెస్ వలననే ఏర్పడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీల ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, సీరపు సుగుణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, వెంకటేశ్వర్లు, పెంకె శ్రీను, చాంద్ పాషా, తురకా లక్ష్మయ్య, వాసుమల్ల సోమయ్య, వల్లమల్ల వెంకటరత్నం, మిరియాల రవి, శశి, జోషి, గడదేసి ప్రభాకర్, పల్లపోతుల ఉదయశ్రీ, ఘనీని, నజీర్ అహ్మద్, సంకటి శ్రీను, సంకటి వెంకన్న, జాకిర్, బండి శ్రీను, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ..

**- భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట సాగు అవసరం..**

**- 50 శాతం సబ్సిడీ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలి..**

**- ములకలపల్లి పీఏసీఎస్ చైర్మన్ సునంద, సర్పంచ్ చంద్రలేఖ**

**ములకలపల్లి, మే 27 ప్రభాతవార్త:**



రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవాలని ములకలపల్లి పంచాయతీ సర్పంచ్ కోర్స చంద్రలేఖ, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి సునంద సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏఓ) అరుణ్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు గానూ మండలంలో 200 క్వింటాళ్ల జీలుగలు, 40 క్వింటాళ్ల జనుము, 5 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ విత్తనాలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓ) సంప్రదించి, ఆధార్ కార్డు ద్వారా సబ్సిడీ విత్తనాలను పొందాలని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 50 శాతం సబ్సిడీ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి సునంద కోరారు. పచ్చిరొట్ట సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని సర్పంచ్ చంద్రలేఖ పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తుపల్లిలోని సాయి స్ఫూర్తి కాలేజ్ ఎన్‌సీసీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఐపిఎల్ టికెట్ బుకింగ్ ఫ్రాడ్ , కొరియర్ స్కామ్ , ఆన్లైన్ బుక్కింగ్ ఫ్రాడ్ , డెలివేరి ఫ్రాడ్, ఇన్సూరెన్స్ ఆఫర్ ఫ్రాడ్ , లోన్ యాప్ అర్రాస్మెంట్ / బ్లాక్ మెయిల్ , డిజిటల్ అరెస్టు ,ఇన్వెస్టెమెంట్ ఫ్రాడ్ ,బ్యాంక్ కేవైసీ అప్డేట్ ఫ్రాడ్, ఆన్లైన్ సేఫ్టీ టిప్స్ , ఏపీకే ఫైల్ ఫ్రాడ్, బెట్టింగ్ యాప్ ల గురుంచి తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సప్, టెలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎన్‌సీసీ 11(టీ) బెటాలియన్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, కల్నల్ విజయ్ కుమార్ , పంకజ్ ధోరన్ , కాలేజీ ప్రిన్సిపల్ శేష సాయి, సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ సిబ్బంది ఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం.ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ మహిళా కానిస్టేబుల్ వి.విజయ లక్ష్మి ్ర, 500 మంది ఎన్‌సిసి విద్యార్థులు హాజరు అయ్యారు.

# హైడ్రాలిక్, ఎలక్ట్రో మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిహైడ్రాలిక్, ఎలక్ట్రో మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి శాఖల మధ్య సమన్వయం కీలకం

- గిరిజన ప్రాంతాల అభివృద్ధి అధికారుల బాధ్యత
- గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎమ్మెల్యేలు డా. తెల్లం, పాయం, జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాచలం,ప్రభాతవార్త :

జిల్లాలోని భద్రాచల, పినపాక నియోజకవర్గాలలో నెలకొన్న అటవీ, రెవెన్యూ భూ సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ అటవీ అనుమతులపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన భద్రాచలం ఐ టీ డి ఏ నందు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట రావు , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ఐటిడిఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు, పోడు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. జిల్లాలో అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు వంటి అంశాలు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని సమస్యలను ప్రతినెల సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల పనులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు.వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, మండల సమాఖ్య భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు, డీఎల్సీ అనుమతులకు సంబంధించిన పెండింగ్ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ.. చర్ల, దుమ్ముగూడెం మండలాలలో రహదారులు, విద్యుత్, త్రాగునీరు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారుల బాధ్యత అని అన్నారు . అర్హులైన గిరిజన రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయడంతో పాటు వెదురు మొక్కలు అందించి వ్యవసాయం చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి వారికి రహదారులు విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించడానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో ఐటిడిఏ పరిధిలో సుమారు రూ.28.39 కోట్ల అభివృద్ధి పనులు, పంచాయతీరాజ్ శాఖలో రూ.6.50 కోట్ల పనులు, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో సుమారు రూ.67 కోట్ల అభివృద్ధి పనులు అటవీ అనుమతుల కోసం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. భూసేకరణ, క్రీడా స్థలాలు, మండల సమాఖ్య భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పోడు పట్టాలు పొందిన రైతులకు బోర్‌వెల్ అనుమతులు కూడా ఇవ్వాలని కోరుతూ, గిరిజనుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో 58 శాతం అటవీ ప్రాంతం ఉన్నందున, ప్రతి అభివృద్ధి పనిలో అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అయినవి అని,సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అటవీ భూములను పరిరక్షిస్తూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు . ఇలాంటి సమన్వయ సమావేశాలు ప్రతి నెల నిర్వహించడం ద్వారా సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అటవీ శాఖ ద్వారా ఇవ్వవలసిన అనుమతులు చట్ట ప్రకారం త్వరితగతిన లభించేలా అటవీ సంపద వన్య ప్రాణుల సంరక్షణ చేస్తూ పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. ఐటిడిఏ పీఓ రాహుల్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారానికే ఈ సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం నిర్వహిస్తున్న గిరిజన దర్బార్‌కు పోడు సమస్యలపై అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారని చెప్పారు. పోడు పట్టాల్లో పేర్ల పొరపాట్లు, పాస్‌బుక్స్ అందకపోవడం, డీఎల్సీ అనుమతులు వచ్చినా పట్టాలు జారీ కాకపోవడం, సర్వే జరగని రైతులు, బోర్‌వెల్ మరియు విద్యుత్ లైన్ అనుమతులు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. అర్హులైన గిరిజనులకు మాత్రమే పోడు పట్టాలు అందేలా, పదేళ్లకు పైగా సాగు చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పోడు రైతులకు బోర్‌వెల్, విద్యుత్ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరిన ఆయన, ఇప్పటివరకు 1076 దరఖాస్తులను అటవీ శాఖకు పంపగా 254 మందికి అనుమతులు లభించాయని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, జిల్లాలో 31 అభివృద్ధి పనులకు సంబంధించి విద్యుత్ శాఖ ఫామ్‌ఏ సమర్పించిన వెంటనే అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ పద్మావతి ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అటవీ, ఐటీడీఏ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు : పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను కుటుంబ సభ్యులతో ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి స్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గా, మసీదులకు వెళ్ళు మార్గాలలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీస్ చర్యలు తీసుకున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్టమైన భద్రతా పరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు.ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ. వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# తాగునీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే పాయం

## - గ్రామస్తులు హర్షాతిరేకాలు

**పినపాక,ప్రభాతవార్త,మే 27:**

మండల పరిధిలోని తోగూడెం ఎస్టీ కాలనీ గుంపు గ్రామస్తుల 20 ఏళ్ల తాగునీటి కల స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో బుధవారం సాకారమైంది.తాగునీటి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను తోగ్గూడెం గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి తక్షణమే విద్యుత్ బోరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశానుసారం అధికారులు బుధవారం సంబంధిత శాఖ అధికారులు విద్యుత్ బోరును ఏర్పాటు చేసేందుకు రిగ్ సాయం తో పనులు ప్రారంభించారు.ఏళ్ల తరబడి తాము తాగునీటికి పడుతున్న కష్టాలు తీరిపోతుండడంతో గ్రామస్తులు హర్షతిరేకాలు వ్యక్తం



చేస్తూ,తమ సమస్యల పట్ల వెంటనే స్పందించి బోరు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సర్పంచ్ వెంకటేష్,ఉప సర్పంచ్ అచ్చ నవీన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చిట్టిమల్ల సతీష్ చారి తదితరులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.




# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**పినపాక,ప్రభాతవార్త,మే 27:**

మండల పరిధిలోని పాండురంగాపురం పంచాయతీ ఇప్పలగుంపు గ్రామానికి చెందిన గొగ్గల అబ్బయ్య,గొగ్గల కృష్ణ ఇళ్లు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న జగ్గారం గ్రామపంచాయతీ సర్పంచ్ గొగ్గల సుహాసిని బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కలిసి పరామర్శించారు.బాధితులకు 50 కేజీల బియ్యం,దుప్పట్లతోపాటు నిత్యావసర వస్తువులు నగదు సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయం సర్వేశ్వరరావు,కాయం జగపతిరావు,వేముల శ్రీనివాసరావు,జాతీయ



ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు గొగ్గల ఆర్కే దొర,తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం పని చేయాలి

## - మణుగూరులో అధికారులకు

## డైరీల పంపిణీ చేసిన కమిటీ నేతలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**

వినియోగదారుల హక్కులు, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ అధికారులు పనిచేయాలని జాతీయ వినియోగదారులు అండ్ మానవ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కోరారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన జాతీయ వినియోగదారులు అండ్ మానవ హక్కుల పరిరక్షణ సమితి 22వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం మణుగూరులో తెలంగాణ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని పలువురు అధికారులు , ప్రజాప్రతినిధులు , జర్నలిస్ట్ లతో పాటు ప్రముఖులను కలిసి సమితి వార్షికోత్సవ డైరీల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారి నరేష్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్



నాగబాబు, ఎస్సై నగేష్, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వూకంటి ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ పిండిగ వెంకట్‌లను సమితి సభ్యులు సత్కరించి డైరీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు మందడి సంజీవరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టుడే ఫ్రీడమ్ న్యూస్ జిల్లా చీఫ్ బ్యూరో బి.ఓదేలు, తెలంగాణ స్టేట్ సెక్రటరీ ఎడెల్లి భవాని శంకర్ , ఈసంపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాలు నిరసన ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**



మణుగూరులో దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి జిల్లా ఆశాపురంలో అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించిన ఆర్ అండ్ బీ అధికారులు మళ్లీ అదే స్థానంలో ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కళ్యాణ్ బాబు మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు వేల్పుల నరేష్, కొమ్ము హుస్సేన్ మాదిగ పొడుతూరి రవి, బూర్గుల సంజీవరావు, శత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీకే సంపత్ కుమార్‌ను కలిసిన నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీ బీ జీ కే ఎస్ )లీగల్ అడ్వైజర్ గా నియమితులైన జి కె సంపత్ కుమార్ ను హైదరాబాద్ లో బుధవారం ఆ యూనియన్ మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, మస్తాన్, జంగం రాజ్ కుమార్, పి కె నాగరాజు, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరపాలి

## - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**

ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరపాలని, వివోఏ , ఐకేపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఐకెపి కార్యాలయం ముందు వివో ఏ ఐకెపి కార్మికులు సంయుక్తంగా చేపట్టిన రిలే దీక్షల శిబిరాన్ని సిపిఐ, ఏఐటీ యూసీ నాయకులతో కలిసి సందర్శించి దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఐకెపి, వివో ఏలు గ్రామాలలో ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్నారని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవితాలు సరిపోవడం లేదని ఆందోళన చేసినప్పుడు, ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీరికి కనీస వేతనం 20వేల



రూపాయలకు పెంచుతావని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కె సర్వర్, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, గోపిశెట్టి శివయ్య, ఆధర్ల రాములు, ఎం రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్ లు పరిష్కారం చేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల,పట్టణ అధ్యక్షులు

## కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**

మణుగూరులో ఐకేపీ, వివోఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బుధవారం మండలం, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు. ఇప్పటికే ఐకేపీ, వివోఏలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్ లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల,పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

## - ఐటిడిఏ పివో బి. రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ అని ఆయన అన్నారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు కుటుంబాలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఈ నెల 29న అండర్ 16 డిస్టిక్ బాస్కెట్ బాల్ సెలక్షన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 27:**

ఈ నెల 29న అండర్ 16 డిస్టిక్ బాస్కెట్ బాల్ సెలక్షన్స్ మణుగూరులో నిర్వహించనున్నట్లు మణుగూరు బాస్కెట్ బాల్ క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్,సెక్రటరీ శ్వేతన్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న మణుగూరు మండలంలోని పివి కాలనీ సీఈఆర్ క్లబ్ నందు సెలక్షన్స్ ఉంటాయని, మణుగూరు అశ్వాపురం, భద్రాచలం, పాల్వంచ,కొత్తగూడెం, టేకులపల్లి ఇల్లందు ఆసక్తిగల క్రీడాకారులు సాయంత్రం 4:00 గంటలకు రిపోర్ట్ చేయాలని ప్రకటనలో కోరారు.

# హామీల అమలుతో దూసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- ఉచిత బస్సు నుంచి ఇందిరమ్మ ఇండ్ల వరకు సంక్షేమ పథకాలపై స్పష్టీకరణ**





**ఇల్లందు, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హంగు, ఆర్భాటాలకు దూరంగా పేదల కోసమే పనిచేస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, వచ్చే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, అర్హులైన పేదలకు పెన్షన్ల పంపిణీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పనితీరుకు గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని, ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు సహించం

**- పూసపల్లి ఓసి ఆలస్యానికి హరిప్రియే కారణం: ఐఎన్టియుసి నేతలు**

**- సెప్టెంబర్‌లో ఓసి ప్రారంభం ఖాయం**

**- 90 శాతం అనుమతులు పూర్తి చేసినట్లు వెల్లడి**



**ఇల్లందు అర్బన్, మే 27, ప్రభాతవార్త:** పూసపల్లి ఓసి విషయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆయన కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఐఎన్టియుసి ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పూసపల్లి ఓసి ఆలస్యానికి హరిప్రియ నాయక్ పాలనలో జరిగిన నిరక్ష్యమే కారణమని ఆరోపించారు. సెప్టెంబర్ నెలలో పూసపల్లి ఓసి ప్రారంభం ఖాయమని స్పష్టం చేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతోనే ప్రాజెక్టు వేగం అందుకుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో యాజమాన్యంతో చర్చలు జరిపి ఓసి ప్రారంభానికి అడ్డంకులను తొలగిస్తున్నట్లు తెలిపారు. పూసపల్లి ఓసికి సంబంధించిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్టియుసి, ఎమ్మెల్యే సమన్వయంతో పరిష్కరిస్తున్నామని, దాదాపు 90 శాతం అనుమతులు ఇప్పటికే పూర్తయ్యాయని వెల్లడించారు. అటవీ శాఖ అనుమతులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పెండింగ్‌లో పడిపోయాయని విమర్శించారు. మే 29న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పూసపల్లి ప్రాంతంలో గ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. డీజీఎంఎస్ సూచనల మేరకు 50 మీటర్ల భద్రతా పరిమితి పాటించాల్సి ఉన్నప్పటికీ, ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 129 ఇళ్ల బాధితులకు భూములు కేటాయించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని వివరించారు. సింగరేణి సంస్థకు 130 ఏళ్ల చరిత్ర ఉందని, ఒకప్పుడు నష్టాల్లో ఉన్న సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గాడిలో పెట్టినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం సంస్థ లాభాల బాటలో నడుస్తోందని, కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసి ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఐదు కొత్త ఓసీలకు అనుమతులు వచ్చినట్లు పేర్కొంటూ, కొత్తగూడెం, సత్తుపల్లి, గోదావరిఖని, కైరిగూడ ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. పూసపల్లి ఓసి ఆలస్యం కాకుండా సెప్టెంబర్‌లోనే ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నేత బాల్కా సుమన్ చేసిన వ్యాఖ్యలను కూడా వెంకటేశ్వర్లు తప్పుబట్టారు. సింగరేణి భవనాలు కూల్చాలని, బొగ్గు రవాణా పట్టాలు ధ్వంసం చేయాలని మాట్లాడటం బాధ్యతారాహిత్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం వేలాది మంది త్యాగాలు చేశారని, కాంగ్రెస్ పార్టీ పాత్రను విస్మరించి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతరం ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ, ఇల్లందు భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. స్ట్రట్ ఫిట్ మైన్ మూతపడే పరిస్థితుల్లో అన్ని పార్టీలను కలుపుకొని పోరాడి గడువు పొడిగించారని గుర్తుచేశారు. జెకె5 ఓసి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, ఐఎన్టియుసి నాయకులు, పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**రూ. 4 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆమోదం**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన బుధవారం హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన మొత్తం 41 కీలక అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యాలయం పై అంతస్తులో రూ. 1.50 కోట్ల వ్యయంతో నూతన కౌన్సిల్ హాల్ నిర్మాణం, పట్టణంలోని 30 వార్డుల్లో పలు అభివృద్ధి పనుల కోసం రూ. 2.50 కోట్ల నిధుల ప్రతిపాదనలకు ఆమోదం, ప్రధాన రహదారుల సెంట్రల్ మీడియన్లలో ఉన్న విద్యుత్ దీపాల రిపేర్ల కోసం సాధారణ నిధుల నుండి రూ. 5 లక్షల కేటాయింపు, జోన్ 1, జోన్ 2 పరిధిలో తరచూ జరుగుతున్న తాగునీటి ట్రంక్ మెయిన్ పైపుల లీకేజీలను అరికట్టేందుకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 5 లక్షలతో ఎయిర్ వాల్స్ ఏర్పాటు, దోమల నివారణ కోసం రూ. 1,49,000 సాధారణ నిధులతో రెండు కొత్త ఫాగింగ్ మిషన్ల కొనుగోలు, బక్రీద్ పండుగ ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం రూ. 2 లక్షల కేటాయింపు అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక వైస్ చైర్ పర్సన్ గూడూ రి అంజలి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిష నర్ బి. కిషన్ పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**కల్లూరు, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పడమటి లోకవరం గ్రామంలో బుధవారం జరిగిన రావూరి నాగరాజు రామలక్ష్మి దంపతుల కుమార్తె ఓణీల ఫంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై చిరంజీవి నీ ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కళ్యాణపు పెద్ద వెంకటేశ్వరరావు సతీమణి కళ్యాణపు కృష్ణకుమారి, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు వున్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వీరభద్రరావు దశదినకర్మకు హాజరైన ఆల్ పెన్షనర్స్ నాయకులు

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలంలోని రంగనాయకుల గుట్ట శ్రీరామ సుదర్శన ఎయిడెడ్ పాఠశాల మాజీ ఉపాధ్యాయులు జె. వీరభద్రరావు దశదినకర్మ కార్యక్రమం బుధవారం వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ముందుగా జె. వీరభద్రరావు చిత్రపటానికి పూలదండలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలను, సమాజంతో ఆయనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ నివాళులర్పించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. సెల్వి ప్రసాద్, గౌరవాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, సీనియర్ డివిజన్ ఉపాధ్యక్షులు ముగడ హరినాథ్, సంఘ నాయకులు ఎం. రాంబ్రహ్మాచారి, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, డి. వెంకటేశ్వర్లు, సూరిశెట్టి కృష్ణ, టి.వి.కె. దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు. అమరుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు అసోసియేషన్ తరఫున ఆళ్వారుల సానుభూతిని తెలియజేశారు.



# వివో ఏల సమస్యల పరిష్కరించాలి

**కల్లూరు, మే 27, ప్రభాతవార్త:** వివోఏ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటియూసి ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న వివో ఏ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి ఆర్ఐ వరప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వివో ఏ ల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మండల సమాఖ్య కార్యాలయం ఎదుట గత పది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా గత 22 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న వివోఏలకు నెలకు కేవలం 5000 రూపాయలు మాత్రమే ఇవ్వడం దారుణమని అన్నారు. వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని సాధారణ, ప్రమాద ,బీమా సౌకర్యం 20 లక్షలు కల్పించాలని 58 జీవోను సవరించాలని, లేనిచో రాష్ట్రంలోని 18 వేల మంది తో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వివోఏల సంఘం అధ్యక్షులు వేము నాగమణి, ఉపాధ్యక్షులు కే నీలవేణి, మల్లిక, రమాదేవి ,విజయలక్ష్మి, దేవమణి ,వెంకట రావమ్మ, అరుణ, జ్యోతి, మాధవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విఓఎలకు సంఘీభావం తెలిపిన పిట్టల అర్జున్

దమ్మపేట, మే 27 ప్రభాతవార్త:
సమస్యల సాధనకై స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద విఓఎలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వాగ్దానాలు నీటి మీద రాతలు లాగా



మారాయని విమర్శించారు. గత ప్రభుత్వం గ్రామ సంఘాల ద్వారా రూ.3వేల వేతనం చెల్లిస్తామని ఇచ్చిన వాగ్దానం కూడా అమలు కాలేదని పేర్కొన్నారు. గ్రామ సంఘాల్లో నిధులు లేవనే పేరుతో ప్రభుత్వం పెంచిన జీతాన్ని అమలు చేయలేదని ఈ జీతాన్ని అమలు చేయటానికి అవసరమైన నిధులను ప్రభుత్వమే కేటాయించాలని డిమాండ్ చేశారు. రూ.20 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలను విఓఎ ల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ నాణ్యమైన లాప్‌టాప్‌లు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, ఐకెపి విఓఎల సంఘం నాయకులు ధనలక్ష్మి ్మ, శ్రీలత, చెన్నమ్మ, పద్మ, వెంకటలక్ష్మి ్మ, శ్రీదేవి, భద్రమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మహిళ వారోత్సవాల కార్యక్రమం

### చట్టాలపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, మే 27 ప్రభాతవార్త:
ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో మహిళా వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తూడి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి పిఓఎస్‌హెచ్ (ప్రివెన్షన్ ఆఫ్



సెక్సువల్ హరాస్మెంట్) 2013 చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో మహిళా సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన 'షీ బాక్స' పోర్టల్ ద్వారా మహిళలు తమ సమస్యలను ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఏసిడిపిఓ అలేఖ్య మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మహిళా వారోత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్లు సౌజన్య, జ్యోత్స్న లతో పాటు మున్సిపల్ కార్యాలయ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 27 ప్రభాతవార్త:
దమ్మపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిపాలనను సామాన్య ప్రజల చెంతకు చేర్చి, పారదర్శకమైన అవినీతి రహితమైన పాలన అందించడమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు,



అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల నిర్వహణ, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని అధికారులను గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "అభయహస్తం 6 గ్యారంటీల" పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న 'మహాలక్ష్మి ్మ పథకం' ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అలాగే 'గృహ జ్యోతి' కింద పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు తీరును మండలంలో సమీక్షి ంచారు. వీటితో పాటు సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించే 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచే 'చేయూత', రైతులకు పెట్టుబడి సాయం అందించే 'రైతు భరోసా' వంటి ప్రతిష్టాత్మక హామీల దరఖాస్తుల క్రోడీకరణను పరిశీలించారు. దళారీల ప్రమేయం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలన ద్వారా ఈ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చూడాలని, దమ్మపేట మండలాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించడమే ఈ సమీక్షా సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు అధికారులుకు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి రావు, సీడీపీవో హేమ సత్య, ఎస్కై షఫీక్ అహ్మద్, హౌసింగ్ ఏఈ రాము, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక కమ్యునిటీలోకి తీసుకురావడమే లక్ష్యం

### రైతు మద్దినేని వెంకట్

దమ్మపేట, మే 27 ప్రభాతవార్త:
తెలంగాణలో ఉన్న లక్ష మంది పామాయిల్ రైతుల్ని ఒక కమ్యూనికేషన్ వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష ్యమని రైతు మద్దినేని వెంకట్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో పామ్ తోటల అభివృద్ధి, రైతు సంక్షేమం అంశాలపై జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులందరూ ఒక కమ్యూనికేషన్ లోకి తీసుకువచ్చి టీజీ ఆయిల్ ఫెడ్ కి అండగా నిలబడి, ప్రైవేట్ కంపెనీలని మన.. మన కుట్రల్ని, వాళ్ళ కుట్రల్ని మన మీద పడకుండా చూసుకోవాలన్నారు. లైఫ్ లాంగ్ టీజీ ఆయిల్ ఫెడ్ అంటే ఇది గవర్నమెంట్ సంస్థ, ఇది ఎప్పటికీ లాభాల్లోనే ఉంటది, రైతులు ఎప్పుడూ ఆనందంగా ఉంటారు, రికవరీ మీద గానీ.. ఎందుకంటే ఇయ్యాల టీజీ ఆయిల్ ఫెడ్ ప్రైవేట్ ఆయిల్ కంపెనీస్ అన్నిటికీ పెద్ద శత్రువు. ఎందుకు అంటే.. వాళ్ళు డిక్లేర్ చేయని ఓఇఆర్‌ని మనం ప్రతి సంవత్సరం గ్రాడ్యువల్‌గా పెంచుకుంటున్నామన్నారు. ప్రైవేట్ కంపెనీల కుట్రలకి మనం వెళ్లకుండా, మనల్ని మనం నిలబెట్టుకొని, మనకోసం పని చేసి, మన అభివృద్ధి కోసం పాటుపడుతున్న రాష్ట్ర తుమ్మల నాగేశ్వరరావును అభినందించుకుంటూ ఆయనని. .మనకోసం అడిగి పని చేయిం చుకునే ప్లాట్‌ఫామ్ తయారు చేయడం కోసం నేనుమిమ్మల్ని అందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు. నాకోసం వచ్చి మీరు నన్నుఆదరించిన ందుకు నా



హృదయపూర్వక ధన్యవాదాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకొయ్యల అచ్యుత రావు, బొచ్చు సత్యనారాయణ, చెన్నకేశవులు, నిమ్మల పుల్లారావు ,రైతులు దొడ్డ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ బాట్మింటన్ పోటీల్లో పేట క్రీడాకారుడు ప్రతిభ

అశ్వారావుపేట అర్బన్, మే 27 ప్రభాతవార్త:
జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అశ్వారావుపేట ఫైర్ కాలనీకి చెందిన మాచవరపు హోసన్న అద్భుత ప్రతిభ కనబర్చాడు. ఈ పోటీలలో ఆయన డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని, అలాగే సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ఘన విజయం సాధించడమే కాకుండా, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు దండు శ్రీనివాసరాజు హర్షం వ్యక్తం చేశారు. కాగా హోసన్న సీనియర్ షటిల్ క్రీడాకారుడు ప్రసాద్



కుమారుడు కావడం విశేషం. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా రాణించి అశ్వారావుపేట ప్రాంతానికి మరిన్ని విజయాలు అందించాలని స్థానికులు, క్రీడా అభిమానులు హోసన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




## షటిల్ బ్యాట్మెంటన్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

దమ్మపేట రూరల్ మే 28 ప్రభాతవార్త :




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు ఈనెల 23, 24 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ పోటీలలో దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన మరీదు నగేష్ అండర్ 11, అండర్ 13 విభాగంలో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. అండర్ 13 డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన మరీదు నగేష్ ను, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు అభినందించారు.

## ఎస్సై రాజేష్ ను సన్మానించిన సోయం

దమ్మపేట రూరల్ మే 27 ప్రభాత వార్త :




దమ్మపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. రాజేష్ కుమార్ ను అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి, సత్యనారాయణ, సోయం వెంకన్న బాబు, ఊకే .నరసింహారావు, వాడే వెంకటేష్, సొరకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శెట్టి కౌరమ్మకు ఎమ్మెల్యే జారె పరామర్శ

దమ్మపేట రూరల్ మే 27 ప్రభాతవార్త :
దమ్మపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చెనశెట్టి చిట్టి బాబు తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కౌరమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడుగు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, చిన్న శెట్టి సత్యనారాయణ, గోపి, కందుల వెంకటేశ్వరరావు, పసుమర్తి కృష్ణారావు, సీనియర్ వార్త పాత్రికేయులు చక్రపు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## మద్దులపల్లిలో మృతి చెందిన యాస కళమ్మ కుటుంబానికి

## ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ నాగమణి

*కామేపల్లి, మే 27 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన



యాస కళమ్మ కుటుంబానికి సర్పంచ్ పడిగ నాగమణి రూ.5000 బుధవారం ఆర్థిక సహాయంగా అందజేశారు.కళమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు, వార్డు సభ్యులు జనపతి వీరన్న,వరస బా బు,మన్నెం వెంకటేశ్వర్లు,ఇమ్మడి వెంకన్న, సామ రామిరెడ్డి,గుండా వెంకట రెడ్డి,సామ నర్సి రెడ్డి తదితరులు పాల్గొని కళమ్మ కు నివాళులు అర్పించారు.

## గ్రామదీపికల సమస్యల పరిష్కరించాలి..

## మాస్ లైన్

*కొణిజర్ల మే 27ప్రభాత వార్త :*

గ్రామా అభివృద్ధిలో శాయ శక్తులా పాటుపడుతూ మహిళల సాధి కారతలో క్రియాశీలక భూమిక పోషిస్తున్న వారిని చైతన్య వంతం చేస్తున్న..డ్వాక్రా సంఘాల గ్రామ దీపికల సేవలు ఘనమే ఐనా వారికి మాత్రం ప్రభుత్వం అరకొర గౌరవవేతనం ఇస్తూ తరబడి గొడ్డు చాకిరి చేస్తూన్నా.. వారి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం కావడంవాళ్లే... నేడు గ్రామ దీపికలు రోడ్డున పడి నిరసన ధర్నా చేయడానికి పూనుకున్న ధైన్యం.. కాగా అట్టి గ్రామ దీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గత ఎనిమిది రోజుల నుంచి చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని కొనిజర్ల మండల కేంద్రంలో బుధవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పాశం అప్పారావు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిరక్ష ్యల్లి వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని వారి యొక్క శ్రమ ని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో వేలాదిమంది గ్రామదేపకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవడం వారి శ్రమని గుర్తించకపోవడం నిరక్ష్యాన్లికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని హెల్త్ పాలసీ అమలు చేయాలని సీనియార్టీ ప్రాతిపదికన సీసీలుగా ప్రమోషన్ ఇయ్యాలని హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామ దీపికల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆ ఉద్యమానికి సిపిఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటదని సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ దీపికల మండల అధ్యక్షురాలు మాణిక్యం,కార్యదర్శి ధనలక్షి ్మ,కోశాధికారి శివారని, తో పాటుగా మండల ఈవోఏలు సైదులు,వెంకటేశ్వర్లు, అరుణ,సుజాత, సులోచన, లక్షి ్మ, పద్మ,శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన నేత మదన్ లాల్

## ఆశయాల సాధన కార్యకర్తల లక్ష్యం

### బి ఆర్ఎస్ నేతలు

*కారేపల్లి,మే27 ప్రభాతవార్త*

ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అని మండల బి ఆర్ఎస్ నేతలు మాజీ జడ్పిటిసి లు ఉన్నం వీరేందర్ వాంకుడోత్ జగన్ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిబస్టాండ్ సెంటర్ వద్ద బుధవారం వైరా నియోజకవర్గ మాజీ



ఎమ్మెల్యే,దివంగత బాణోత్ మదన్‌లాల్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను మరువలేనివి అన్నారు..గిరిజనులకు ప్రాధాన్యతను కల్పిస్తూ కార్యకర్తలను బిఆర్ఎస్ నాయకులను తమ తోబుట్టువులే ఆదరించిన అకాల మృతి పార్టీ శ్రేణులకు తీరనిలోటని అన్నారు.ఆయన సూచించిన నీబద్దత,కచ్చితత్వం, ఆశయాలే ప్రధాన లక్ష ్యంగా భావిస్తూ పార్టీ నియోజకవర్గంలో అభివృద్ధి పరుస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు గౌసుద్దీన్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్ నాయక్, మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తాతా వెంకన్న, దొంకెన రవీందర్,అబ్దుల్ వహీద్, ఎండి ఖలీల్ ఉల్లా ఖాన్, జుంకీలాల్,రామచంద్రయ్య,గంగరబోయిన మురళి, దానబోయిన సమ్మయ్య,చింతల సంపత్,పేర్ని వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ సేవలు స్లాగనీయం

### వైరా అభివృద్ధి ప్రదాత మదన్లాల్

*వైరా టౌన్ మే 27 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ అభివృద్ధికి మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ చేసిన సేవలు స్లాగనీయమని. వైరా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మదన్నాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం వైరా రింగ్ రోడ్ సెంటర్లో స్థానిక ఇండోర్ స్టేడియం సమీపంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అప్పం సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు నేతలు మాట్లాడుతూ బానోత్ మదన్లాల్ అకాల మరణం వైరా నియోజకవర్గానికి తీరని లోటని. మదర్లాల్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుందని కెసిఆర్ నాయకత్వంలో ఆయన అనేక అభివృద్ధి పనులు చేపట్టారని అభివృద్ధి అంటే కెసిఆర్ అని వైరా నియోజకవర్గ అంటే మదన్లాలని అన్నారు. ఆయన రాజకీయ ప్రస్తానాన్ని పలువురు కొనియాడారు. అనంతరం పులిహోర మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె మనిషా లక్షి ్మ, సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు, వనమ విశ్వేశ్వర రావు, బాణాల వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, లాలా అహ్మద్. తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు దొంతబోయిన వెంకటేశ్వరరావు, చిలక చిన్న కోటయ్య.నాయకులు మాదినేని దుర్గ ప్రసాద్. కామినేని శ్రీనివాసరావు, మేడా శ్రీనివాసరావు.దారెల్లి పవిత్ర కుమారి, బండి కోటయ్య. సత్యానందం.కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.






## క్రికెట్ టోర్నమెంట్ తో యువతలో జోష్ నింపిన గుడిపూడి

### యువశక్తి నిర్వీర్యం కాకుండా సేవా మార్గాల్లో దృష్టిసారించాలి

### మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చాఎన్నారై గుడిపూడి

*కారేపల్లి మే 28 ప్రభాతవార్త*

నేటి యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ ప్రతిభా పాట వాళ్లను సమాజ సేవకు వినియోగిస్తూ సేవా మార్గాల్లో రాణించాలని ఎన్నారై తపన. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఇటీవల కాలంలో తగ్గుతున్న ఆదరణను గమనించి క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలో రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి వైరా శాసనసభ్యులు



చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు ఈ టోర్నమెంట్లో 41 టీములు పాల్గొన్న ఎలాంటి వివాదాలకు తావు లేకుండా క్రీడాకారులందరినీ సమన్వయ పరిచిన తీరు ప్రశంసనీయం.. అదేవిధంగా ఎన్నారై తల్లి జ్ఞాపకార్థం మహిళలకు వెయ్యి చీరలను పంపిణీ చేయడంతో పాటు నిరుపేద వృద్ధ మహిళకు తల దాచుకునేందుకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఒక గది నిర్మించి ఇస్తానని తెలపడం విశేషం!యువత సేవా మార్గాలపై దృష్టి సారించాలని తపనతో తోపాటు నేటి రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చే క్రమంలో యువకుల ప్రాధాన్యత ఎంత ఉందో తెలియచెప్పేందుకే ప్రయత్నిస్తూ మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలుపుతున్న ఎన్నారై. సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు గేట్ కారేపల్లి లో బుధవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో యువశక్తిని అభివృద్ధి పదం వైపు నడిపించే క్రమంలో కార్యాచరణ ప్రణాళిక ద్వారా తాను ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నేటి రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని సంకల్పంతో యువత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తనకున్న సంపద లో పలు సేవా కార్యక్రమాల్లో సహకారం అందిస్తూ మార్పు తీసుకురావడమే లక్ష ్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. సమాజ సేవలో నిమగ్నమవుతూనే గ్రామీణ యువత లో మార్పు తీసుకువచ్చేందుకే ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## నిరావధిక సమ్మె చేస్తున్న వి వో ఏ లకు టిఆర్ఎస్ మద్దతు

*వైరా టౌన్ మే 27 (ప్రభాతవార్త)*

పట్టణ పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తున్న వివో ఏ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఈనెల 18 నుండి నీరావధిక సమ్మె నిర్వహిస్తున్న వివో ఏ లకు బుధవారం టిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలుపు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వివో ఎలా న్యాయమైన కోరికలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని వారికి 25 వేల వేతనం ఇవ్వాలని. ప్రమాద బీమా ఆరోగ్య భీమా వర్తింపజేయాలని. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కార్మికులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనమ విశ్వేశ్వరరావు. బాణాల వెంకటేశ్వరరావు.మాజీ పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్. తన్నీరు నాగేశ్వరరావు. కామినేని శ్రీనివాసరావు. మాదినేని దుర్గాప్రసాద్. ఏదులూరి శ్రీనివాసరావు. కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ సేవలు అమోఘం...

**- పేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత కమలపాషా...**

సత్తుపల్లి మే 27 ప్రభాతవార్త:





సమాజంలోని నిరుపేద కుటుంబాలకు, పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నేత మహమ్మద్ కమల్ పాష కొని యాడారు. సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని నిత్యం దాదాపు 200 మందికి రోగులకు నిత్య అన్నదానం అందించటాన్ని లైన్స్ క్లబ్ యొక్క సేవ లు వెలకట్టలేని వి అని, ఈ సందర్భంగా కమల్ పాషా అన్నారు. ఏరియా హాస్పిటల్ లోని లైన్స్ క్లబ్ సత్తుపల్లి నిత్యం రోగులకు అందిస్తున్న అల్పాహారం బుధవారానికి 928 రోజులు కావటంతో ఈరోజు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నేత ఎండి కమల్ పాషా హాజరై రోగులకు అల్పాహారాన్ని స్వయంగా అందించారు. అనంతరం లక్ష రూపాయల విలువైన 13 మంది పేద విద్యార్థులకు ఉచితంగా లైన్స్ క్లబ్ వారు అందించిన సైకిళ్లను ఎండి కమల్ పాషా చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ పి డి జి ధారా కృష్ణారావు, జోన్ చైర్మన్ పెనుగొండరమేష్, చైర్మన్ గోగడ రవి, కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, క్లబ్ బాధ్యులు జంగా సత్యనారాయణ ,దొడ్డ కృష్ణయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, కొండపల్లి సత్యనారాయణ రెడ్డి గండ్ర విజయసారథి తదితరులు హాజరైయ్యారు.




# బిజెపిపాలనలో పేద ప్రజల బ్రతుకులు భారంగా మారాయి....

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు...**

సత్తుపల్లి మే 27 ప్రభాతవార్త:



దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ జనాభాలో 80 శాతం గా ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల యొక్క జీవితాలు భారంగా మారాయని, సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగిపోతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. సత్తుపల్లి మండలం రామానగరంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగిఆకాశంఅంటుతున్నాయని సామాన్యమధ్యతరగతి ప్రజలజీవితాలుఅల్లకోలాలంగా మారాయని దండు విమర్శించారు. జీఎస్టీ పేరుతో పేదలపై భారాల మీద భారాలు వేస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశాన్ని దేశ సంపదను దళారుల పాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పాలకుర్తి వీరయ్యదండు జగన్ వెంకటేశ్వరరావు సత్యనారాయణ సాయి కొండయ్య రవీంద్ర షద్దక్కు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేత,కౌన్సిలర్...

సత్తుపల్లి మే 27 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ తొమ్మిదో వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ నేత మహమ్మద్ కమల్ పాషా, కౌన్సిలర్ జగన్నాథం శీను బుధవారం పరిశీలించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పనులు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ, ప్రజలు వారు కావలసిన రీతిలో పనులు చేయించుకోవాలని వారు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లా ఆదేశాల మేరకు తాము ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనులు చేస్తామని ఈ సందర్భంగా కమల్ పాషా, జగన్నాథం శీను లు ప్రజలకు హామీ ఇచ్చారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలి

**- రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు**

పెనుబల్లి, మే 27, ప్రభాతవార్త :

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షులు మోరంపూడి వెంకట్రావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో రావుల రాజబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మోటార్స్ కి మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న రైతుబంధు నిధులను తక్షణమే రైతులకు అందించాలని అన్నారు. రైతులు ఏ రకం పంటలు వేస్తే బోనస్ వస్తదో ప్రభుత్వం ప్రకటించి, గ్రామస్థాయి వరకు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఏడాది వర్షాల పరిస్థితి, నీటి లభ్యత, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎలాంటి విత్తనాలు ఉపయోగించాలి అనే అంశాలపై వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు సమయానికి అందుబాటులో ఉంచాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమై రైతులకు సహకారం అందించాలని రైతు సంఘాల నాయకులు కంచర్ల వెంకటేశ్వరరావు, చావ రమేష్, చల్లపల్లి వెంకటేశ్వరరావు, సర్వేశ్వరరావు నాగేశ్వరరావు, జమలయ్య పాల్గొన్నారు.




# చదువుకు విలువ ఇవ్వండి..

**- ఏసీపీ వసుందర యాదవ్ ఐపీఎస్...**

సత్తుపల్లి మే 27 ప్రభాతవార్త:



చదువుకు విలువ ఇస్తే భవిష్యత్తు అందంగా ఆవిష్కరించబడుతుందనీవిద్య విజయానికి మార్గంకష్టపడి చదివితేనే విజయం సాధ్యంఅని సత్తుపల్లి ఏసీపీ వసుందర యాదవ్, ఐపీఎస్ అన్నారు. తెలంగాణ పాలీసెట్ ఎంట్రెన్స్ 2026లో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటిన స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎం.డి. అర్బాజ్ అలీను గురువారం వసుంధర ప్రశంసించారు.పది తరాల పేదరికాన్ని ఒకే ఒక్క తరంలో పోగొట్టగల శక్తి చదువుకే ఉంది. చదువు మనిషిని సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చుతుందని అన్నారు.విద్యతో పేదవాడు కూడా ధనవంతుడు కాగలడని అని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయపాలన, క్రమశిక్షణతో చదివితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. అర్బాజ్ సాధించినవిజయం ఇతర విద్యార్థులకుస్ఫూర్తిదాయకమని అభినందించారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ,విద్యార్థి తండ్రి అఫ్జల్ పాల్గొన్నారు.

# జననేత జనక్ ప్రసాద్‌కు డాక్టరేట్...

**- సన్మానించిన ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు...**

*సత్తుపల్లి మే 27 ప్రభాతవార్త :*

సింగరేణి కార్మికుల కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను ప్రభుత్వం డాక్టరేట్ తో సత్కరించడం సంతోషంగా ఉందని సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ ను గురువారం ఏరియా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ బలోపేతానికి పోరాడే యోధుడు జనప్రసాద్ అన్నారు. ఆయన అధ్యక్షతన సింగరేణి సత్తుపల్లి ఏరియా పరిధిలోని కార్మికుల సమస్యలను సింగరేణి యాజమాన్యంతో చర్చించి త్వరితగతినపరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపడతామని కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ఇక్బాల్, మహేష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కారమయ్యే వరకు బి ఆర్ఎస్ పోరాడుతుంది

**- వివోఏలకు సండ్ర సంఘీభావం, హామీ**

పెనుబల్లి, మే 27, ప్రభాతవార్త:

వివోఏ ల సమస్యల పరిష్కారం అయ్యేవరకు బీఆర్ఎస్ శాసనసభలోను, బయట పోరాడుతామని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం పెనుబల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట వివోఏ లు నిర్వహిస్తున్న ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపి ప్రసంగించారు. వివోఏ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కేటీఆర్ ద్వారా తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు రైతులకు కార్మికుల అభివృద్ధికి దోహదపడుతున్న వివో ఏ ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివో ఏ లను సెర్ప్ పోద్యోగులుగా గుర్తించాలని, హెచ్ఆర్ వర్తింపచేయాలని, నెలకు 20 వేల రూపాయలు కనీస వేతనం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వివోఏ లను సీసీలుగా ప్రమోట్ చేయాలని, 58 జీవోను సవరించాలని సండ్ర డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల గోవిందరావు, మందదపు అశోక్ కుమార్, వంగా చిన్న పందు, వివోఏ లు కర్ణాటక జ్యోతి రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వరరావు, బొర్రా లీలావతి, చీకటి నాగలక్ష్మి ,కోట అరుణ, కొండ ప్రియాంక పాల్గొన్నారు.

## మత్స్యరైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి..

**కూసుమంచి, మే27 (ప్రభాతవార్త) :**

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్, షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3



రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, పెద్దపల్లి, మహబూబాబాద్, ములుగు, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. కార్యక్రమంలో పాలేరు శాస్త్రవేత్త బి. రవీందర్ నీటి నాణ్యత ప్రమాణాలు, యాజమాన్యం అను అంశం పై మాట్లాడుతూ నీటి నాణ్యత ప్రమాణాలు ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయని అవి భౌతిక, రసాయనిక ప్రమాణాలు, వీటిని కావలసిన మోతాదులో ఉంచుకున్నట్లయితే మన చేపల చెరువులకు ఎలాంటి రోగాలు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. మరో శాస్త్రవేత్త పి. శాంతన్న మాట్లాడుతూ..పంజరాలలో చేపల పెంపకం, దడీలలో చేపల పెంపకం చేసేటప్పుడు పాటించవలసిన నీటి యాజమాన్య పద్ధతులు, మేత యాజమాన్య పద్ధతులు, వ్యాధుల నిర్వహణ గురించి మత్స్యకారులకు సంక్షి ప్తంగా వివరించారు. డాక్టర్ కె. అరుణ్, ఆక్వా ప్రీన్యూర్, కరీంనగర్ మాట్లాడుతూ..జలాశయాలలో నీటి ఆవరణ వ్యవస్థను గుర్చి తెలంగాణ మత్స్యకారులకు సంక్షి ప్తంగా వివరించారు.

## బచ్చోడులో కరెంటు కష్టాలు:

**చిమ్మచీకట్లోనే సంత.. వ్యాపారుల కడుపుమం**

**తిరుమలాయపాలెం, మే 27(ప్రభాత వార్త)**

వీధిలైట్లు లేక బచ్చోడు గ్రామ సంత చిమ్మచీకట్లో మగ్గిపోయింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, పాలకవర్గం పట్టింపులేని తనంతో బుధవారం సంతకు వచ్చిన ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంత ముగిసే సమయానికి, రాత్రి ఏడున్నరకు గానీ అధికారులకు మెలుకువ రాలేదు.బుధవారం సాయంత్రం నిర్వహించిన వారపు సంతకు కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనేందుకు వచ్చిన మహిళలు, వృద్ధులు వీధిలైట్లు లేక చిమ్మచీకట్లో తడబడ్డారు. టార్చిలైట్లు, సెల్‌ఫోన్ వెలుతురులో కూరగాయల నాణ్యతను గుర్తించలేక, డబ్బులు లెక్కపెట్టుకోలేక నానా అవస్థలు పడ్డారు. "చీకట్లో కుళ్లిపోయిన కూరగాయలు ఇచ్చినా తెలియదు. డబ్బులు ఎక్కువ ఇచ్చినా, తక్కువ తీసుకున్నా తెలియని పరిస్థితి" అని ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. సంత కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన చిరు వ్యాపారుల పరిస్థితి మరింత దయనీయం. వెలుతురు లేకపోవడంతో కూరగాయలు, ఆకుకూరలు అమ్ముడుపోలేదు. చీకటి పడేసరికి జనం పలచబడడంతో తెచ్చిన సరుకు తెచ్చినట్టే మిగిలిపోయింది."రోజంతా కష్టపడి తెచ్చిన సరుకు అమ్ముడుపోకపోతే మా పిల్లలు పస్తులుండాలి. లైట్లు వేయాలన్న ఇంగితం కూడా అధికారులకు లేదా" అని ఓ కూరగాయల వ్యాపారి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రతి బుధ వారం సంత జరుగుతుందని తెలిసినా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదు. సంత మొదలైనప్పటి నుంచి చీకటి పడేవరకు వీధిలైట్లు వెలగలేదు. స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. తీరా సంత ముగిసే సమయానికి, రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో హడావు డిగా లైట్లు వేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గ్రామంలో సంత రోజున కనీసం వీధిలైట్లు వేయించే బాధ్యత పంచాయతీ పాలకవ ర్గానిది. అయితే పాలకులు మాత్రం ఈ విషయాన్ని పూర్తిగా గాలికొది లేశారన్న విమర్శలు వస్తున్నాయి."ఓట్లు అడగడానికి వచ్చే నాయకులు, మా కష్టాలు తీర్చడానికి రారు. ఒక్కరోజు లైట్లు వేయించలేని వారు గ్రామాన్ని ఏం ఉద్ధరిస్తారు" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, పాలకవర్గం స్పందించి ప్రతి వారం సంత రోజున సాయంత్రం 5 గంటలకే వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, చిరు వ్యాపారులు నష్టపోకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే నిరసన తప్పదని హెచ్చరిస్తున్నారు.



## బందెలదొడ్డి వివాదం ప్రజల నిర్ణయమే శిరోధార్యం:

### సర్పంచ్ చంద్రయ్య స్పష్టీకరణ

**తిరుమలాయపాలెం, మే 27 (ప్రభాత వార్త):**

రఘునాథపాలెం గ్రామంలో బందెలదొడ్డి స్థలంపై వచ్చిన ఆరోపణలను సర్పంచ్ చంద్రయ్య పూర్తిగా ఖండించారు. ప్రజల నిర్ణయమే తమ నిర్ణయమని, గ్రామ సభ తీర్మానం లేకుండా ఎలాంటి పని చేపట్టలేదని, భవిష్యత్తులోనూ చేపట్టబోమని ఆయన స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల సమైక్య భవన నిర్మాణంపై గ్రామ ప్రజల అభిప్రాయం మేరకే ముందుకు వెళ్తున్నాం. వార్డు సభ్యుల సమావేశంలో, గ్రామ పెద్దల సమక్షంలో చర్చించిన తర్వాతనే బందెలదొడ్డి ఆవరణంలో ఏవోఎల్ భవనం నిర్మించాలని తీర్మానం చేసుకున్నాం. ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం



తీసుకోలేదు. రికార్డుల్లో తీర్మానం ఉంది. ఒకవేళ గ్రామ ప్రజలు మెజారిటీగా ఆ స్థలంలో వద్దని నిర్ణయిస్తే, ప్రజలు సూచించిన ప్రత్యామ్నాయ స్థలంలోనే భవనం నిర్మించడానికి పాలకవర్గం సిద్ధంగా ఉంది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఒక్క అడుగు కూడా వేయం. బందెలదొడ్డి స్థలంలో గతంలోనే కూలిపోయి ఉన్న పాత గోడలను మేము తొలగించలేదు. ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చిమొక్కలను మాత్రమే శుభ్రం చేశాం. వందేళ్లనాటి చెట్లను నరికివేశారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. ఆ స్థలంలో ఎలాంటి చెట్లను తొలగించలేదు. ఒకవేళ భవిష్యత్తులో నిర్మాణానికి అడ్డుగా ఎండిపోయిన, ప్రమాదకర చెట్లు ఉంటే అటవీ శాఖ అనుమతితో, నిబంధనల ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ఆ స్థలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొక్కలు నాటి, హరితవనం అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పచ్చదనం కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం. పందాలకు, పంతాలకు పోకుండా గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని సర్పంచ్ చంద్రయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సమైక్య భవనాన్ని సకాలంలో పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తేవాలన్నదే తమ ఉద్దేశం. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో చర్చించుకుందాం. అపోహలకు తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తాం అని ఆయన పేర్కొన్నారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఏదైనా సందేహాలు ఉంటే నేరుగా పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రామదీపికల సమస్యలు పరిష్కరించాలి..

### సీపీఎం నాయకుల డిమాండ్.

**.కూసుమంచి, మే 27 (ప్రభాతవార్త) :**

గ్రామదీపికల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ద్వారా సంఘంలోని గ్రామ దీపికలు తమ హక్కుల కోసం చేస్తున్న నిరసన కార్యక్రమాలు జయప్రదం కావాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి గ్రామదీపికలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. .గ్రామదీపికలకు పదోన్నతులు, కనీస అవసరాలు తీర్చి, నెలకు 20 వేల రూపాయలను జీతాన్ని ఇవ్వాలని 58 జీవోని సందలించాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 56 మంది గ్రామ దీపికలు గత కొద్దిరో జులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. మండలంలోని 1200 గ్రూపులను గ్రూప్ కి 10 మంది చొప్పున 12000 మంది మహిళల పొదుపు, రుణ సౌకర్య బాధ్యతలను చూస్తూ ఉన్నారు. గ్రామంలో జనాభా లెక్కలు, ఎలక్షన్ల డ్యూటీలు, గ్రామ సభలు మండల సభలు అభివృద్ధి ప్రణాళికా సభలు, ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్ తో పెట్టే సభలకు మహిళలను తరలించడంలో, మెడికల్ క్యాంపులు నిర్వహించడంలో, గ్రామంలో జరిగే ప్రతి ప్రభుత్వ కార్యకలాపాలలో నిరంతరం పనిచేస్తున్న గ్రామ దీపికలకు నెలకు 5 వేల రూపాయల చొప్పున జీతం ఇవ్వడం చాలా బాధాకరం అన్నారు. కనీస వేతన చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామ దీపికకు 20 వేల రూపాయలు చొప్పున జీతాలు పెంచాలని, గ్రామ దీపికలకు సీసీగా పదోన్నతులు కల్పించాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బిక్కసాని గంగాధర్, చిట్టూరి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్త:**

భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు బుధవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు సూచన మేరకు ఘనంగా నిర్వహించారు. తొలుత



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటంకు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ దేశం కోసం చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, రాయ పూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనా రాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీ నారాయణ,పైనంపల్లి సర్పంచ్ కుక్కల నరేష్, షేక్, సుభానియా, రాయపూడి రోహిత్, తోట వాసు, మన్నె నరేష్, సామల కోటేశ్వరరావు, మోరం మల్లయ్య, చిట్టెంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## జనగణన తనిఖీ చేసిన తహసీల్దార్..

**ఎక్కడ చిన్నపొరపాటు జరగొద్దు**

**ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలి**

**బోటిమీదితండాలో ఎన్యూమరేటర్లకు సూచనలు చేసిన తహసీల్దార్ సైదులు**

**కూసుమంచి, మే 27 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో జరుగుతున్న సెన్సెస్ (జనగణన) విషయంలో ఎక్కడ చిన్నపొరపాటు చోటుచేసుకోవద్దని తహసీల్దార్ డీ సైదులు ఎన్యూమరేటర్లకు సూచించారు. బుధవారం మండలంలోని కూసుమంచి గ్రామరెవెన్యూ పరిధి బోటిమీదితండాలో జనగణన ఎన్యూమరేటర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ..ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన గ్రామాలలోని ప్రతి కుటుంబాన్ని సదర్శించాలని కోరారు. ఒక ఇంటిదగ్గర కూర్చుని, మరొక కుటుంబ వివరాలు సేకరించవద్దని, ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి కుటుంబ సభ్యుల ఎదుటే వివరాలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు ప్రస్తుతం అందరూ అందుబాటులోనే ఉంటున్నారని, ఇదే మంచి అవకాశం అని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలవడం వల్ల పొరపాట్లు జరగకుండా ఉంటాయన్నారు. సమస్యలు కానీ, ఫిర్యాదులు కానీ దరిచేరవన్నారు. అందుకు అనుగుణంగా ఎన్యూమరేటర్లు తమ టైంటేబుల్ సెట్ చేసుకుని జనగణన చేపట్టాలని కోరారు. ఏదైనా జటిలమైన సమస్య ఎదురైతే తనకు తెలియపరచాలని సూచించారు. జనగణన పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు చోటులేకుండా మండలంలో నిర్వహించి, జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని సూచించారు. వివరాలు సేకరించే క్రమంలో ఎవరి ప్రోద్బలం, కానీ వ్యక్తిగత ఆసక్తిగానీ చూపకుండా ప్రభుత్వం ఏ నియమావళి తమకు అప్పగించిందో దాని ప్రకారం జనగణన చేపట్టి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి





**ధాన్యం నిల్వలను వెంటనే మిల్లులకు తరలించండి...**

**అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యం రక్షణ చర్యలు చేపట్టాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**చుంచుపల్లి, మే 27 ప్రభాతవార్త**

చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు పూర్తి చేసేలా చర్యలు



చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్, రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు కేంద్రాల్లో తాగునీరు, నీడ, సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు .అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంటడి సి ఓ ప్రేమ్ కుమార్, డి ఎం సతీష్, చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు

**గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలి**

**వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 27**

మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, గర్భిణీల రిజిస్టర్లు, టీకాల కార్యక్రమ అమలు తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణీలకు అంచనా వేయబడిన ప్రసవ తేదీల సమయం ప్రకారం నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి గర్భిణీకి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. గర్భిణీలు ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. తల్లి మరియు శిశు మరణాలను తగ్గించేందుకు హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రాబోయే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి మైక్రో ప్రణాళికను సిద్ధం చేసి, ఐదేళ్ల లోపు పిల్లల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ఇంటింటికి వెళ్లి 0 నుండి 5 సంవత్సరాల పిల్లల కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలు పరిశుభ్రత పాటించడం, మరుగుదొడ్లు వినియోగించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, రాధిక, నర్సింగ్ ఆఫీసర్, సిబ్బంది ఉన్నారు.



# చికెన్ కర్రీలో బల్లి!

**కోదాడ క్రాస్ రోడ్డు రమేష్ దాబాలో ఘటన**

**వేడి వేడిగా తింటూ బల్లి కనిపించడంతో నిర్ఘాంతపోయిన కస్టమర్**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :**

వేడి వేడిగా వండి వడ్డించే దాబాల్లో చికెన్ కర్రీ ఆర్డర్ చేస్తే దానితో పాటు బల్లి మాంసం కూడా ఉచితంగా లభిస్తుంది. ఇది నిజంగా నిజమండీ బాబు.! ఆరగించే ధైర్యం ఉంటేనే ఇలాంటి దాబాలకు వెళ్లాలి మరి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కోదాడ క్రాస్ రోడ్‌లో ఉన్న రమేశ్ దాబా 1లో చికెన్ కర్రీలో బల్లి దర్శనం ఇవ్వడం కలకలం రేపింది. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ కోసం రమేష్ డాబా 1 దగ్గర ఆగి చికెన్ కర్రీ, పుల్కాలు ఆర్డర్ చేశారు. బాగా ఆకలి వేస్తుండటంతో ఎంచక్కా చికెన్ కర్రీతో పుల్కాలు తింటుండగా అందులో బల్లి దర్శనమిచ్చింది. దీంతో వాళ్లు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. ఇప్పటిదాకా రుచిగా ఆరగించింది బల్లి పడిన చికెన్ కర్రీనా? అని బెంబేలెత్తారు. వెంటనే నిర్వాహకులను పిలిచి గట్టిగా ప్రశ్నించారు. అయినా వారి నుంచి నిర్లక్ష్యపు సమాధానమే వినిపించింది. ఫలితంగా కస్టమర్లు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఆహార తనిఖీ అధికారులు అక్కడికి చేరుకుని శాంపిల్స్ కలెక్ట్ చేశారు. వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతపై ఎలాంటి నిఘా లేదని అధికారులు గుర్తించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే హోటళ్లు, దాబాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పట్టణంలో కల్తీ ఫుడ్, నాసిరకం ఆహారంపై అధికారుల నిఘా పూర్తిగా విఫలమైందని ప్రజలు మండిపడుతున్నారు. రోజురోజుకూ హోటళ్లు, దాబాల్లో నాణ్యత లేని ఆహారం విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మే 27 ప్రభాతవార్త**




త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదర, సోదరీమణులు వారి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆహ్లాదకరంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గా, మసీదులకు వెళ్ళు మార్గాలలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయాలు కలుగకుండా చర్యలు తీసుకున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేశారని తెలియజేయడం జరిగింది. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ శాఖకు తెలియజేయవలసిందిగా లేదా డయల్ 100ను సంప్రదించవలసిందిగా ప్రజలకు పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది.